ప్రజాశక్తి

ఆదివారం 13 ఏప్రిల్ 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా



మనదే హవా

● ఇంటర్ ఫలితాల్లో కృష్ణాకు ప్రథమ, ఎన్‌టిఆర్‌కు తృతీయ స్థానాలు ● కృష్ణాకు వరుసగా పదోసారి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా), ఎడ్యుకేషన్ (విజయవాడ) : ఇంటర్ పరీక్షా ఫలితాల్లో కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాలు తమ హవాను కొనసాగించాయి. రాష్ట్రస్థాయిలో కృష్ణాజిల్లా ప్రథమ స్థానం సాధించగా, ఎన్‌టిఆర్ జిల్లా మూడో స్థానంలో నిలిచింది. ఇంటర్ బోర్డు శనివారం విడుదల చేసిన ఫలితాల్లో కష్ణా జిల్లా వరుసగా పదోసారి ప్రథమ స్థానం పొందింది. 2024-25లో కష్ణాజిల్లా నుంచి 24,571 మంది విద్యార్థులు మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరుకాగా, 20,885 మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 20,885 మంది హాజరుకాగా, 19,523 ఉత్తీర్ణత సాధించారు. కృష్ణాజిల్లాలో మొదటి సంవత్సరం ఫలితాల్లో 61 శాతం, రెండో సంవత్సరం ఫలితాల్లో 79 శాతం సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే మొవ్వ ప్రభుత్వ జూనియర్ కళాశాల 87 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాల 83.5 శాతం దక్కించుకుని రెండో స్థానంలో, మచిలీపట్నం లేడీ యాంప్తిల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 79 శాతంతో మూడోస్థానంలో నిలిచాయి. మచిలీపట్నంలోని లేడీ అంప్తాల్ జూనియర్ కళాశాలకు చెందిన ఎంపిసి విద్యార్థిని ఎ.బాల త్రిపుర సుందరి 1000 మార్కులకుగాను 980 మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. మొవ్వలోని క్షేత్రయ్య జూనియర్ కళాశాల ఎంపిసి విద్యార్థి కె.మురళీధర్ 1000/973 మార్కులతో రెండో స్థానంలో నిలిచాడు. ఆకునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంపిసి విద్యార్థిని వి.వరలక్ష్మి, అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాల బైపిసి విద్యార్థిని కె.మేఘన సంధ్య 1000/954 మార్కులు సాధించి జిల్లాలో మూడో స్థానంలో నిలిచారు.

కృష్ణాజిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీని అభినందిస్తున్న ఇంటర్ బోర్డ్ అధికారి పి.బి.సాల్మన్‌రాజు

ఇంటర్ బోర్డు అధికారి అభినందనలు

ఇంటర్ ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించి కష్ణా జిల్లాను వరుసగా ప్రథమ స్థానంలో నిలిపిన విద్యార్థినీ విద్యార్థులకు ఇంటర్మీడియట్ బోర్డు అధికారి పి.బి.సాల్మన్ రాజు అభినందనలు తెలిపారు. పరీక్షల నిర్వహణలో తమ వెన్నంటి ఉండి పూర్తి సహకారం అందించిన కలెక్టర్ డికె.బాలాజీ, ఎస్‌పి ఆర్.గంగాధరావులకు కతజ్ఞతలు తెలిపారు.

ఎన్‌టిఆర్ జిల్లాకు మూడో స్థానం

ప్రభుత్వ కళాశాలల్లో 49 శాతం ఉత్తీర్ణత

ఇంటర్ పరీక్షా ఫలితాల్లో ఎన్‌టిఆర్ జిల్లా రాష్ట్ర స్థాయిలో మూడో స్థానం సాధించింది. శనివారం ప్రకటించిన ఫలితాల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 89 శాతం, మొదటి సంవత్సరంలో 81 శాతం ఫలితాలను సాధించి కష్ణా, గుంటూరు జిల్లాల తర్వాత మూడో స్థానంలో నిలిచింది. ఈ జిల్లా నుండి మొత్తం మొదటి సంవత్సరం విద్యార్థులు 39,200 మంది విద్యార్థులు హాజరుకాగా, 31,676 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 35,484 మంది హాజరుకాగా, 31,736 మంది ఉత్తీర్ణత సాధించి 89 శాతం ఫలితాలను పొందారు. గత ఏడాది జిల్లా సగటు ఉత్తీర్ణత 87 శాతం కాగా, ఈ ఏడాది 2 శాతం పెరిగింది..

ప్రభుత్వ కళాశాలల్లో 49 శాతం

ఎన్‌టిఆర్ జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల్లో 49 శాతం ఉత్తీర్ణత నమోదైంది. జిల్లాల్లో మొత్తం 10 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. మొదటి సంవత్సరం పరీక్షలకు 997 మంది హాజరు కాగా, 485 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 606 మంది హాజరు కాగా, 398 మంది ఉత్తీర్ణత సాధించారు.

ఒకేషనల్ కళాశాలల్లో

ఎన్‌టిఆర్ జిల్లాలో ఆరు ఒకేషనల్ కళాశాలలు ఉండగా, మొదటి సంవత్సరం పరీక్షలకు 241 మంది హాజరుకాగా, 206 మంది ఉత్తీర్ణత సాధించారు. .

ప్రభుత్వ కళాశాల విద్యార్థి ప్రతిభ

విజయవాడ పాయకాపురం జూనియర్ కళాశాల విద్యార్థి రాజ్యలక్ష్మి సీనియర్ ఎంపిసి పరీక్షలకు హాజరుకాగా, 1000 మార్కులకుగాను 984 మార్కులు సాధించింది. రాజ్యలక్ష్మి రాష్ట్రంలోనే అత్యంత ప్రతిభ కనబరచింది. ఈకళాశాల నుండి ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 143 మంది హాజరుకాగా, 97 మంది ఉత్తీర్ణత సాధించారు. 67.83 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

తరకటూరులోని సమగ్ర రక్షిత మంచినీటి పథకాన్ని పరిశీలిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు

మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - గూడూరు : వేసవి మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. కృష్ణాజిల్లా గూడూరు మండలం తరకటూరులోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును, సమగ్ర రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని ఆయన శనివారం పరిశీలించారు. తొలుత సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద మోటార్లతో మంచినీటిని పంపింగ్ చేస్తున్న ప్రక్రియను పరిశీలించారు. ట్యాంకులో ఏ మేరకు నీరు ఉంది, ఎన్ని మోటార్లు వినియోగించారు, ఇంకా ఎన్ని రోజులు పడుతుందనే వివరాలను మునిసిపల్ ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమగ్ర రక్షిత మంచినీటి సరఫరా పథకంలో భాగంగా నిర్మించిన ట్యాంకులను, ఏరేటరు, హైడ్రాలిక్ ఫ్లోలెటర్, పంపుహౌస్లను పరిశీలించారు. అక్కడ ఉన్న నీటిని క్లోరినేషన్ సరిగా చేశారా లేదా అని స్వయంగా సీసాలోకి నీటిని తీసుకొని టెస్ట్ ట్యూబ్‌లో వేసి పరీక్షించారు. ప్రజలకు సరఫరా చేస్తున్న మంచినీరులో ఎలాంటి తేడా ఉండకూడదని స్పష్టం చేశారు. తప్పనిసరిగా పరీక్షించి పరిశుభ్రమైన నీటిని సరఫరా చేయాలని మున్సిపల్, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీర్లను ఆదేశించారు. ఈసందర్భంగా మంత్రి కొల్లు

(మిగతా 2లో)

మత సామరస్యాన్ని కాంక్షిస్తూ

నేడు సమైక్యతా శంఖారావం

ప్రజాశక్తి - విజయవాడ : మత సామరస్యాన్ని కాంక్షిస్తూ విజయవాడ మొగల్రాజపురంలోని పిబి సిద్ధార్థ ఆడిటోరియంలో ఆదివారం ఉదయం 10.30 గంటలకు 'సమైక్యతా శంఖారావం' జాతీయ సదస్సు జరుగుతుంది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రముఖ సాహితీవేత్త, ఎఐసిసి మైనారిటీ విభాగం చైర్మన్, రాజ్యసభ సభ్యులు అయిన ఇమ్రాన్ ప్రతాప్ ఘడి, విశిష్ట అతిథిగా ప్రముఖ సుప్రీంకోర్టు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ పాల్గొంటారు. గౌరవ అతిథులుగా ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ఆనంద్ వర్ధన్, పౌర హక్కుల సంఘం నేత ప్రొఫెసర్ హరగోపాల్, యుపి మాజీ మంత్రి మొయిద్ అహ్మద్ హాజరుకానున్నారు. ఆత్మీయ అతిథులుగా మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, ఎపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ తెలసిరెడ్డి, సొసైటీ ఆఫ్ కమ్యూనల్ హార్మోనీ వైస్ ప్రెసిడెంట్ కె.విజయరావు, మాజీ ఎంపి, సిపిఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ అజీజ్ పాషా, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పాల్గొంటారు. చాపకింద నీరులా దేశంలో పాకుతున్న మత ఛాందస భూతాన్ని నిలువరించేందుకు జరుగుతున్న మత సామరస్య శంఖారావంలో లౌకికవాదులు, మత సామరస్యాన్ని కాంక్షించే శాంతికాముకులు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్య ప్రేమికులు తదితర అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

అంబేద్కర్ చిత్రం పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పిడిఎఫ్ మాజీ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు

రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే సత్తా ప్రజలకుంది

పిడిఎఫ్ మాజీ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే సత్తా ప్రజలకు ఉందని పిడిఎఫ్ మాజీ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా "రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లు - నేటి కర్తవ్యం" అన్న అంశంపై శనివారం మచిలీపట్నంలోని ఈశ్వర రెసిడెన్సీలో సదస్సు జరిగింది. ఈ సదస్సులో లక్ష్మణరావు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే శక్తి ప్రజలకు ఉందన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ప్రకటించిన ఎమర్జెన్సీ సమయంలో సైతం ప్రజలు పోరాడి ప్రజలు రాజ్యాంగాన్ని కాపాడుకున్నారన్నారు. 1977లో ఇందిరాగాంధీ ఎన్నికలకు వెళితే కాంగ్రెస్ పార్టీని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారని గుర్తుచేశారు. స్వయాని ఇందిరా గాంధీ, ఆమె కుమారుడు సంజయ్ గాంధీ కూడా ఓడిపోయారని వివరించారు. రాజ్యాంగ పరిరక్షణే ప్రజలు అంబేద్కర్ ఇచ్చే ఘనమైన నివాళి అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమైక్య స్ఫూర్తి, లౌకికవాదం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, స్వతంత్ర న్యాయ వ్యవస్థ, ఈ వ్యవస్థల నిర్వహణపై ఆధిక్యత రాజ్యాంగం కల్పించిన విశేష అధికారాలుగా పేర్కొన్నారు. ప్రపంచంలో 60 ప్రజాస్వామ్య

(మిగతా 2లో)

సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్‌ను కలిసిన ఐలు నేతలు సుంకర రాజేంద్రప్రసాద్, యడవల్లి రమేష్, సంపర శ్రీనివాసరావు, ఎస్.రమేష్, ఎ.సుధాకర్, బి.రవి, ఎ.పద్మనాభం, అల్తాఫ్

ప్రశాంత్ భూషణ్‌ను కలిసిన ఐలు నేతలు

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలో జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు విజయవాడ వచ్చిన సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్‌ను శనివారం ఆంధ్రప్రదేశ్ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నాయకులు కలిశారు. స్టేట్ గెస్ట్‌హౌస్‌లో ఉన్న ఆయనను ఐలు నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్, ఐలు ఎపి హైకోర్టు కమిటీ కార్యదర్శి యడవల్లి రమేష్, ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంపర శ్రీనివాసరావు, కోశాధికారి సప్పా రమేష్, రాష్ట్ర నాయకులు ఆలూరి సుధాకర్, బొమ్మసాని రవి, అల్లం పద్మనాభం, అల్తాఫ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు

మోపిదేవి ఆలయాన్ని దర్శించుకున్న డిజిపి దంపతులు

ప్రజాశక్తి - మోపిదేవి : కృష్ణాజిల్లా మోపిదేవి గ్రామంలోని శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా దంపతులు శనివారం ఉదయం దర్శించుకున్నారు. డిజిపి దంపతులకు ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు, వేద పండితులు, అర్చక స్వాములు, ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా గుప్తా దంపతులు మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారి డిజిపి గుప్తాకు పట్టు వస్త్రాలు, శ్రీ స్వామి వారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. జిల్లా ఎస్పి ఆర్.గంగాధర్ రావు, అవనిగడ్డ డిఎస్‌పి, సబ్ డివిజన్ పోలీస్ ఉన్నతాధికారులు డిజిపి పర్యటనలో పాల్గొన్నారు.

డిజిపి హరీష్ కుమార్ గుప్తా దంపతులకు చిత్రపటం అందిస్తున్న ఆలయ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు

ఎంపి చిన్నిని కలిసిన ఎంఎంసి చైర్‌పర్సన్ రేగళ్ల

ప్రజాశక్తి - విజయవాడ : తిరువూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా నియమితులైన రేగళ్ల లక్ష్మీ అనిత, ఆమె భర్త, టిడిపి గంపలగూడెం మండల అధ్యక్షుడు రేగళ్ల వీరారెడ్డి శనివారం విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో రేగళ్ల లక్ష్మీ అనిత, ఎపి స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అధారిటీ చైర్మన్ శావల దేవదత్తు, జిల్లా తెలుగు రైతు సంఘం అధ్యక్షుడు చెరుకూరి రాజేశ్వరరావు తదితరులు ఎంపిని కలిశారు. తమపై నమ్మకంతో మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్‌గా అవకాశం కల్పించినందుకు ఎంపికి రేగళ్ల దంపతులు కతజ్ఞతలు తెలిపారు. ఎంపి శివనాథ్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గంపలగూడెం గ్రామ సర్పంచ్ కోట పుల్లమ్మ, గంపలగూడెం తెలుగు యువత అధ్యక్షుడు మానికొండ రామకష్ణ (ఎంఆర్‌కె), టిడిపి ఎ.కొండూరు మండల అధ్యక్షుడు గడ్డి కష్ణారెడ్డి, ఎఎంసి మాజీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, జడ్‌పిటిసి మాజీ సభ్యులు కష్ణారావు, లెఫ్ట్ కెనాల్ నాగార్జున సాగర్ మాజీ చైర్మన్ వై.పుల్లయ్య చౌదరి, టిడిపి నాయకులు బూరగ నారాయణ, ఎన్.టి.వెంకటేశ్వరరావు, పీకలనాయక్, బీమ్లా నాయక్, కొర్లమండరాజు పాల్గొన్నారు.

విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ను మర్యాదపూర్వకంగా కలిసిన తిరువూరు ఎంఎంసి చైర్‌పర్సన్ రేగళ్ల లక్ష్మీ అనిత, ఆమె భర్త రేగళ్ల వీరారెడ్డి తదితరులు

తాగునీటి సరఫరాకు అంతరాయం

పునరుద్ధరణకు విఎంసి అధికారులు చర్యలు

ప్రజాశక్తి - విజయవాడ

నగరంలోని మూడో డివిజన్ నాగార్జున నగర్ ఎలివేటెడ్ లెవెల్ సర్ఫేస్ రిజర్వాయర్ (ఇఎస్‌ఎల్‌ఆర్) షట్టర్ పడిపోయినందున తాగునీటి సరఫరాకు శనివారం సాయంత్రం అంతరాయం కలిగింది. అయినా అధికారులు సత్వరమే మరమ్మతులు పూర్తిచేసి ఆదివారం ఉదయం నుండి తాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పునరుద్ధరించారని విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ ఇంజినీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి తెలిపారు.

పాత్రికేయుల హౌసింగ్ సొసైటీ స్థలంలో ప్రశాంతంగా ఆక్రమణల తొలగింపు

- సొంతింటి కలను సాకారం చేస్తాం: యార్లగడ్డ
- కోర్టు ఆదేశాలొచ్చాక తదుపరి చర్యలు : తహశీల్దార్

విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలోని 'ది విజయవాడ వర్కింగ్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్' స్థలంలోని అక్రమ ఆక్రమణల తొలగింపు కార్యక్రమం శనివారం ఉదయం ప్రశాంతంగా జరిగింది. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఆదేశాల మేరకు విజయవాడ రూరల్ మండల తహశీల్దార్ సుగుణ తమ సిబ్బందితో ఉదయం 6.30 గంటల సమయానికే సొసైటీ స్థలం వద్దకు చేరుకున్నారు. రెండు జెసిబిల ద్వారా చేపట్టిన ఆక్రమణల తొలగింపు పనులను మండుటెండలో స్వయానా దగ్గరుండి పర్యవేక్షించారు. ముందుజాగ్రత్తగా ఎలాంటి ఆటంకాలకు తావులేకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయించారు. గత జనవరి 26న సొసైటీ స్థలంలోనే జరిగిన మహా జనసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు.. పాత్రికేయుల దీర్ఘకాలిక సమస్యకు ముగింపు పలుకుదామనే స్పష్టమైన హామీతో కార్యచరణకు శ్రీకారం చుట్టారు. ఈమేరకు శాసనసభ సమావేశాల్లోనూ ఆయన ఈ సమస్యను ప్రభుత్వ దష్టికి తీసుకెళ్లారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వ హయాంలో 17 ఏళ్ల క్రితం పాత్రికేయులకు గహ సదుపాయం కోసం కేటాయించిన ఈ స్థలం నేటికీ నిరుపయోగంగా వుందనీ, 150 మంది పాత్రికేయ కుటుంబాల సొంతింటి కలను తెలుగుదేశం పార్టీ నేతత్వంలోని కూటమి ప్రభుత్వం సాకారం చేయాలంటూ యార్లగడ్డ విజ్ఞప్తి చేశారు. దీనిపై సభలో రాష్ట్ర సమాచార - పౌర సంబంధాలు, గహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కూడా సానుకూలంగా స్పందించారు. ఈ సమస్య తన దష్టికి కూడా వచ్చిందనీ, జర్నలిస్టుల సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలమైన ఆదేశాలిస్తున్న నేపథ్యంలో నున్నలోని జర్నలిస్టుల సొసైటీ స్థలంలో రాష్ట్ర గహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలోనే ఇళ్లు నిర్మించి ఇస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు.

ఈ క్రమంలోనే గత 20 రోజులుగా సొసైటీ స్థలం హద్దుల నిర్ధారణకు తహశీల్దార్ సుగుణ తమ సిబ్బందితో సర్వే చేయించారు. సొసైటీకి చెందిన కొంత స్థలం ఆక్రమణలకు గురైనట్లు ఈ సందర్భంలో గుర్తించారు. సొసైటీ సభ్యుల సహకారంతో తొలుత స్థలం చుట్టూ హద్దురాళ్లు వేయించే పనులు పూర్తి చేయించారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఆదేశాల మేరకు శనివారం ఉదయాన్నే ఆక్రమణల తొలగింపు పనులకు తహశీల్దార్ సుగుణ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. ది విజయవాడ వర్కింగ్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ విజ్ఞాపన మేరకు నాటి వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రభుత్వం నున్న గ్రామంలోని అర్బన్ ల్యాండ్ సీలింగ్ భూమి 3 ఎకరాల 48 సెంట్లు సొసైటీకి కేటాయిస్తూ జీవోఎంఎస్ 480 జారీ చేసిందని చెప్పారు. ఆ తర్వాత నున్న బైపాస్ రోడ్డు నిర్మాణ అవసరాల కోసం అధికారుల ప్రతిపాదన మేరకు సొసైటీ కొంత స్థలాన్ని వదులుకోగా, ఇంకా 2 ఎకరాల 16 సెంట్లు సొసైటీ పేరున మిగిలి వుందన్నారు. ఈ స్థలంలో 'ప్రధాన మంత్రి ఆవాస్ యోజన - ఎన్టీఆర్' పథకం కింద టిడ్కో ద్వారా పాత్రికేయులకు ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని 2019 మార్చిలో నాటి ప్రభుత్వం కూడా జీవోఆర్టీ 377 ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. అయితే, ఇటీవల సొసైటీ విజ్ఞాపన మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో తాము స్థలం సరిహద్దులు నిర్ధారించామని చెప్పారు. అక్రమ ఆక్రమణల్లో కొంతమేర తొలగించామని, మిగతా వాటిపై కోర్టు ఆదేశాలు వచ్చిన తర్వాత తదుపరి చర్యలకు ఉపక్రమిస్తామని తహశీల్దార్ సుగుణ వివరించారు. తమ దీర్ఘకాల సమస్య పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన మంత్రి కొలుసు పార్థసారథి, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, తహశీల్దార్ సుగుణకు, ఆక్రమణల తొలగింపులో సహకరించిన పోలీసు, రెవెన్యూ సిబ్బందికి జర్నలిస్ట్స్ హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడు చిగురుపాటి సతీష్ బాబు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకట్రావు ధన్యవాదాలు తెలిపారు. విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దష్టికి తీసుకెళ్లి, వచ్చే రెండు నెలల్లో గహ నిర్మాణ పనులకు ఆయన చేతులమీదుగా శంకుస్థాపన జరిగేలా తమవంతు ప్రయత్నం చేస్తామని యార్లగడ్డ భరోసా ఇచ్చారంటూ వారు కతజ్ఞతలు ప్రకటించారు.

ఆక్రమణల తొలగింపును పర్యవేక్షిస్తున్న తహశీల్దారు సుగుణ

CHANGE OF NAME

I (OLD NAME) REDDIPALLI SIVA PARVATHA. mother of. No 16127471p SPR REDDIPALLI SRIKANTH Residing at 77-37-6 Ajith singh nagar, santhi nagar,payakapuram, Vijayawada 520015. ANDHRA PRADESH state. (New name) Have changed my name to REDDIPALLI SIVA PARVATHI, Vide Affidavit dated 02/04/2025. Sworn before notary. VIJAYAWADA

మొదటిపేజీ తరువాయి

రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే సత్తా ప్రజలకుంది

దేశాల రాజ్యాంగాలను పూర్తిగా అధ్యయనం చేసి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులపాటు రాజ్యాంగ రచనకు సమయం తీసుకుని అంబేద్కర్ రాజ్యాంగ శిల్పిగా కీర్తిపొందారని అన్నారు. అయితే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత పదేళ్లుగా రాజ్యాంగం కల్పించిన సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తోందన్నారు. బిజెపి ప్రభుత్వ పాలనలో రాజ్యాంగానికి సవాళ్లు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రధానంగా జమిలి ఎన్నికలు, డిలిమిటేషన్, జిఎస్‌టి, వక్ఫ్ సవరణ చట్టం, పౌరసత్వం తదితర అంశాల విషయంలో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. 1973లో కేశవానంద భారతి వర్సెస్ కేరళ కేసులో సుప్రీంకోర్టు మన రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చే అధికారం ఎవరికీ లేదని ఇచ్చిన తీర్పును లక్ష్మణరావు గుర్తుచేశారు. న్యాయశాఖ, ఎన్నికల కమిషన్, యుపిఎస్‌సిని స్వతంత్రంగా పనిచేసుకోనివ్వడంలేదని పేర్కొన్నారు. ఈ వ్యవస్థల్లో ఆర్‌ఎస్‌ఎస్ ప్రమేయం పెరిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పులిచ్చిన రంజన్ గొగొయ్ ఆ తర్వాత వెంటనే రాజ్యసభకు ఎన్నికయ్యారన్నారు. అయోధ్య రామాలయం విషయంలో కేంద్రానికి అనుకూలంగా తీర్పు ఇచ్చిన అబ్దుల్ నజీర్ నేడు ఆంధ్రప్రదేశ్‌కు గవర్నరుగా ఉన్నారని పేర్కొన్నారు. తనకు వ్యతిరేకంగా మాట్లాడిన వారిపై కేంద్ర ప్రభుత్వం సిబిఐ, ఇడి, ఐటి దాడులతో భయపెడుతోందన్నారు. ఈసదస్సులో సిపిఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ, కెవిపిఎస్ కృష్ణాజిల్లా అధ్యక్షులు చీకటి రాజేష్, యుటిఎఫ్ నాయకులు కె.వెంకటేశ్వరావు, లాయర్స్ యూనియన్ వేణు, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు చంద్రపాల్, అంగన్వాడీ నాయకులు ఎ.రమాదేవి, జ్యోతిరావు పూలే విజ్ఞన కేంద్రం నుంచి పామర్తి నాగయ్యచ ఐద్వా జిల్లా నాయకులు కె.సుజాత ఎల్‌ఐసి యూనియన్, ఐసియు జనరల్ సెక్రెటరీ కిషోర్ తదితరులు మాట్లాడారు.

మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు

మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ తరకటూరు మంచినీటి పథకం ద్వారా మచిలీపట్నం, పెడన, గూడూరు మండలాల ప్రజలకు అవసరమైన తాగునీటిని సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుత వేసవిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మచిలీపట్నంలోని పంపుల చెరువు, తరకటూరులోని సమగ్ర మంచినీటి పథకాన్నీ మంచినీటితో నింపడానికి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద 450 హెచ్‌పి సామర్థ్యం గల అదనపు మోటార్లు తెప్పించి గత వారం రోజులుగా నీటిని పంపింగ్ చేస్తున్నట్లు తెలిపారు. మరో నాలుగు రోజుల్లో నీటిని తోడే ప్రక్రియ పూర్తవుతుందన్నారు. ప్రస్తుతం సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు సామర్థ్యం 5.1 మీటర్లు కాగా ప్రస్తుతం 4.5 మీటర్లు మేరకు నీరు ఉందన్నారు. మచిలీపట్నం నగరంలోని పంపు చెరువులో ప్రస్తుతం 8 అడుగుల వరకు నీరు ఉందని, 13 అడుగుల పూర్తి సామర్థ్యం వరకు నీటిని నిల్వ చేసేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించామని తెలిపారు. వచ్చే 70 రోజుల వరకు మంచినీటికి ఎలాంటి కొరత లేకుండా అన్ని చెరువులను పూర్తిగా నింపాలన్నారు. ఈ ప్రక్రియను పూర్తయ్యే వరకు నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు. మంచినీటి కొరత రాకుండా ఉండాలనే ఉద్దేశంతో ఫిల్టర్ బెడ్లను రూ.2.40 కోట్ల వ్యయంతో మంజూరు చేశామని, టెండర్ల ప్రక్రియ నడుస్తోందని, త్వరలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. కష్ణా నది నుండి వాటర్ గ్రిడ్డు ద్వారా బందరు వరకు పైప్‌లైన్ వేయించి ఇంటింటికీ కుళాయి ద్వారా మంచినీటిని సరఫరా చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామని వివరించారు. ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి దష్టికి తీసుకొని వెళ్లి త్వరలో తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పర్యటనలో మునిసిపల్ డిఈ రాంప్రసాద్, ఏఈ రాజేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగరాజు, జల వనరుల శాఖ ఏఈ హరీష్, గొర్రెపాటి గోపీచంద్, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు కాగిత వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు బండి రామకష్ణ, ఇలియాస్ బాషా, లంకె శేషగిరిరావు పాల్గొన్నారు.

IN THE COURT OF THE VIII ADDITIONAL DISTRICT JUDGE, VIJAYAWADA

E.P.No.28/2022 in O.S.No.76/2013

Between:
Sunkara Durga Lakshmi ...Decree Holder
And
Uppalapati Sambasiva Raju & Others ...Judgment Debtors

To
JDR No.11:- Mandireddy Mohan Prasad Reddy, S/o. Late. M.Bhaskara Reddy, R/o. D.No.43-143-1/52, Reddy Gari Street, Krishnaveni Public School, Opp. Lane, New Ajith Singh Nagar, Vijayawada-15.

Please take notice that the above named Decree Holder got filed the above numbered E.P. against you and others praying the Hon'ble Court for recovery of the amount due under the decree by attachment and sale of E.P. Schedule Property and the same stands posted to 21-04-2025 for your appearance.

Therefore, you are hereby directed by this notice to appear before this Court on the above said date at 10.30 a.m., in person or through your advocate to answer the said suit. Else, the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)

Sd/-
GOLI NARASIMHARAO
GOLI RAMA DEVI
ADVOCATES
D.No.32-13/1-3, Anjaneya Street, Near Sivalayam, Mogalrajpuram, Vijayawada-10

ఆక్రమణలు తొలగింపు

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : మచిలీపట్నం నగర పరిధిలోని కాలేఖాన్ పేట ఏరియాలో నగరపాలక సంస్థ అధికారులు శనివారం ఆక్రమణ తొలగింపు ప్రక్రియ మొదలుపెట్టారు. ఇప్పటికే కొంతమంది స్వచ్ఛందంగా తమ నివాస గహాలకు సంబంధించిన సామాగ్రిని తరలించుకుంటున్నారు. కోర్టు స్టే ఉత్తర్వులు కారణంగా ఆగిన ఆక్రమణ తొలగింపు శనివారం నాటికి 35 రోజుగా కొనసాగుతోంది.

ఆందోళన చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని కవుతరం పెద్ద హరిజనవాడ ప్రాంతంలోని మండల పరిషత్ ప్రాథమిక ఎస్‌డబ్ల్యూ పాఠశాలలోని మూడు నాలుగు ఐదు తరగతులను విలీనం పేరుతో ఇతర పాఠశాలకు తరలించొద్దని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల వద్ద శనివారం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోటప్రోలు నాగు , వెంకటేశ్వర నాయక్ ఈడీ శ్రీనివాసరావు ప్రసన్న, రుక్మిణి పాల్గొన్నారు.

డిజిపిని కలిసిన విక్కుర్తి

ప్రజాశక్తి-(మోపిదేవి) : డిజిపి హరీష్ కుమార్ గుప్తాను అవనిగడ్డకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు శనివారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చిన హరీష్ కుమార్ గుప్తాను విక్కుర్తి స్థానిక ఎస్ విహార్ లో మర్యాదపూర్వకంగా కలిసి, సత్కరించారు. మోపిదేవి అవుట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ ను పూర్తిస్థాయిలో స్టేషన్ గా క్రమబద్ధీకరించాలని ఈ సందర్భంగా డిజిపిని విక్కుర్తి కోరారు. నోటిఫికేషన్ రాగానే అనుమతులు ఇస్తామనీ డిజిపి తెలిపారు.

పెనమకూరులో పోషన్ పక్వాడ

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని పెనమకూరు సచివాలయ పరిధిలోని అంగన్వాడి పాఠశాలలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి కార్యకర్తలు జ్యోతి, లక్ష్మి, మహాలక్ష్మి, శివ దుర్గల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పెనమకూరు సర్పంచ్ నందేటి గంగా భవాని, పెనమకూరు ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ బల్లెపోగుల ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులివ్వాలి

సమావేశంలో మాట్లాడుతున్న పంచకర్ల రంగారావు

ప్రజాశక్తి-చల్లపల్లి : నూతన కౌలు రైతు చట్టంలో మార్పు చేయాలని ఏపీ కౌలు రైతు సంఘం కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి పంచకర్ల రంగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక గుంటూరు బాపనయ్య శ్రామిక భవనంలో ఘంటసాల చల్లపల్లి మోపిదేవి మండలాల చెందిన కౌలు రైతు సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న పంచకర్ల రంగారావు మాట్లాడుతూ భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డు నివ్వాలని కోరారు. కౌలు రైతులకు బ్యాంకు రుణాలు, రైతు భరోసా, కల్పించాలి అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఖరీఫ్ లో మిగిలిన రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. మినుము మొక్కజొన్న పంటలకు మద్దతు ధర ప్రకటించాలని కోరారు. రైతులు కౌలు రైతులకు రుణాల అందించాలని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కూలీలకు 200 రోజులు పని కల్పించాలని అన్నారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం కష్ణా జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు, జిల్లా కౌలు రైతు సంఘం సహాయ కార్యదర్శి మరీ సురేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యద్దనపూడి మధు, సంఘం నాయకులు వాకా రామచంద్రరావు పాల్గొన్నారు

వేసవి శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విలేకర్లుతో మాట్లాడుతున్న స్టేడియం కమిటీ సభ్యులు

ప్రజాశక్తి - గుడివాడ : ఎన్‌టిఆర్ స్టేడియంలో జరిగే వేసవి శిక్షణ శిబిరాన్ని గుడివాడ పరిసర ప్రాంతాలలోని 15 సంవత్సరాలలోపు బాలబాలికలు సద్వినియోగం చేసుకో వాలని కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్‌లు తెలిపారు. శనివారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మే 1వ తేదీ నుండి మే 28వ తేది వరకు వివిధ క్రీడా అంశాలలో జరిగే సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు, కోచ్‌లు, మేనేజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఈనెల 14 న జరగబోయే రాజ్యాంగ పిత , ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 136 వ జయంతి సందర్భంగా స్థానిక ఎఎఎన్ఎం అండ్ వివి ఆర్ ఎస్ ఆర్ ఇ ఎం హైస్కూల్ విద్యార్థిని,విద్యార్థులకు వక్తృత్వ పోటీలను శనివారం నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో అతిథులు గా పాల్గొన్న విజయవాడ స్పీకింగ్ ట్రీ సీనియర్ ట్రైనర్ భాస్కర్, గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ కు చెందిన సీనియర్ లెక్చరర్స్ కె.శరత్ బాబు , ఎం.శివప్రసాద్ లు అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని మేధోసంపత్తిని పెంచుకోవాలని వివరించారు. పోటీలలోని విజేతలకు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సాతులూరి రీనా, స్కూల్ డైరెక్టర్ శ్రీనివాసమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'విజయ' కళాశాల విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-చల్లపల్లి : ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో చల్లపల్లి విజయ జూనియర్ కాలేజీ విద్యార్థులు ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. సీనియర్ ఇంటర్ ఎంపీస్ ఇంగ్లీష్ మీడియం లో డొక్కు ప్రియాంక 990 మార్కులు సాధించి కళాశాల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. మునగాల తేజస్విని 989, తుపాకుల లోకవ్య శ్రీ 988, పడవల శ్రీ సత్యప్రియ 986, మామిడి ఎల్ వి ఎస్ సాయి లక్ష్మి 985, బాసా జ్యోత్స్న 984, నాదం శెట్టి రక్షిత 983, వంగర పావని 965 మార్కులు సాధించారు. 470 మార్కులకు గాను బుస్సా భార్గవి, ఇంటి తేజస్వి, టేకు అఖిల్ లు 464 మార్కులు సాధించి కళాస్థాయి కళాశాల స్థాయిలో ప్రదర్శన స్థానంలో నిలిచారు. కళా శాల కరస్పాండెంట్ శివరామ ప్రసాద్, ప్రిన్సిపాల్ షేక్ రషీద్, పెమ్మసాని రమేష్‌లు విద్యార్థులను అభినందించారు.

నాగాయలంక విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -నాగాయలంక : ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాల్లో జడ్పీహెచ్ఎస్ ప్లస్, నాగాయలంక విద్యార్థినులు చక్కటి ఫలితాలు సాధించినట్లు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పివిఎన్వి ప్రసాదరావు తెలిపారు. ఎనిమిది మంది విద్యార్థులు ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలకు హాజరవుగా ఆరుగురు విద్యార్థులు పాసయ్యారని, అందులో విశ్వనాథపల్లి పవిత్ర అత్యధికం గా 905/1000 మార్కులు సాధించిందని ఆయన తెలిపారు. ఆరుగురు విద్యార్థుల్లో ముగ్గురు విద్యార్థులు ఏ గ్రేడ్ సాధించగా మరో ముగ్గురు బి గ్రేడ్ సాధించటం విశేషం అన్నారు. విద్యార్థినులను, ఉపాధ్యాయులను పాఠశాల హెచ్ఎం, ఎస్ఎంసి చైర్మన్ వక్కపట్ల లీలా మారుతి అభినందించారు.

గంజాయి విక్రేతల అరెస్టు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : 25.62 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని ఐదుగురు ముద్దా యిలను అరెస్టు చేసినట్లు మచిలీపట్నం చిలకలపూడి సర్కిల్.ఇన్స్పెక్టర్ అబ్దుల్ నబి తెలిపారు. చిలకలపూడిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాచవరం మెట్టు దగ్గర తనిఖీలు నిర్వహిస్తూ ఉండగా ఆ సమయంలో గంజాయి విక్రయిస్తున్న బలగం నాగరాజు తోపాటు నలుగురు వ్యక్తులు పట్టుబడ్డారన్నారు. వారి వద్ద నుండి 25.62 గంజాయి 6000 రూపాయల నగదు, ఒక కారు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలకలపూడి పోలీస్‌స్టేషన్ .ఎస్ఐ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలని నిరసన

ప్రజాశక్తి-ఉయ్యూరు : వంట గ్యాస్ సిలిండర్ పై పెంచిన రూ 50 వెంటనే తగ్గించాలని మహిళా సంఘం ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కీర్తి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని సుందరమ్మపేటలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కీర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యుత్తు చార్జీలు, పెట్రోల్ డీజిల్ చార్జీలు, గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలు పెంచి ప్రజల మీద పెనుబారాలు వేశారని ఆరోపించారు. నరేంద్ర మోడీ ప్రజలపై అధిక భారాలు వేసి దేశ సంపద అదాని అంబానికి కట్టబెడుతున్నారని దుయ్యబట్టారు. పేద ప్రజలు సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయని ఆరోపించారు. ఈ నిరసన కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు రమణ కే వెంకటేశమ్మ స్వర్ణకుమారి కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాకినేని బసవపున్నయ్యకు నివాళి

ప్రజాశక్తి-చల్లపల్లి : సిపిఎం అగ్రనేత, స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మాకినేని బసవపున్నయ్య చేసిన సేవలు మరువలేనివని పలువురు నేతలు కొనియాడారు. బసవ పున్నయ్య 33వ వర్ధంతిని స్థానిక గుంటూరు బాపనయ్య శ్రామిక భవనంలో నిర్వహించారు. పంచకర్ల రంగారావు, శీలం నారాయణరావు, వాకా రామచంద్రరావు, యద్దనపూడి మధు, మేడంకి వెంకటేశ్వరారావు, మరీదు సురేష్, బెజవాడ నాగేశ్వరరావు, లంకపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

బసవపున్నయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఇంటర్ ఫలితాల్లో విస్సన్నపేట విద్యార్థుల జోరు

ప్రజాశక్తి - విస్సన్నపేట : సిద్ధార్థ కాలేజ్‌లో ప్రథమ సంవత్సరం ఎ.పూజిత 466/470 సాధించగా ద్వితీయ సంవత్సరం 986/1000 కె అంజనాదేవి ఎం.ప్రవల్లిక, ఎన్.అనూహ్య, ఎన్.మౌనిక, శ్రీ శ్రీ కాలేజ్ ప్రథమ సంవత్సరం 465/470 ఎస్ లిఖితాశ్రీ ద్వితీయ సంవత్సరం 986/100 కె.త్రివేణి, వికాస్ కాలేజ్ ప్రథమ సంవత్సరం 464/470 కట్టి బోయిన అనూష ద్వితీయ సంవత్సరం 982/100 పంతంగి లావణ్య, ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల విస్సన్నపేట ప్రథమ సంవత్సరం 444/470 కె.సాయి ద్వితీయ సంవత్సరం 960/100 జె.సి.బిజ్జరమ్మ ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నరసాపురంలో ప్రథమ సంవత్సరం 450/470 కె.హేమలత ద్వితీయ సంవత్సరం 925/100 ఎం ధనలక్ష్మి సాధించారు.

శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : చుట్టుగుంట శ్రీచైతన్య కళాశాల (రవీంద్రనాథ్ ఠాగూర్ భవన్) క్యాంపస్ విద్యార్థిని షేక్ ఆఫీఫా తబస్సుమ్ సినియర్ ఇంటర్ బైపిసిలో వెయ్యి మార్కులకు గాను. 992 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో (992/1000), అలాగే సత్యనారాయణపురం క్యాంపస్లో సినియర్ ఇంటర్ ఎంపిసిలో సి.హెచ్ వైష్ణవి (987/1000) మార్కులు సాధించినట్లు ఎగ్జిక్యూటివ్ డీన్ గుంటూరు హరిబాబు తెలిపారు. శనివారం నాడు కళాశాల ప్రాంగణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ ఫలితాలలో తమ కళాశాలకు చెందిన విద్యార్థి ప్రథమస్థానంలో నిలవడం గర్వకారణం అన్నారు. సినియర్ ఎం.పి.సి విభాగంలో కె.జి.స్నేహలతరెడ్డి (984/1000), కె.యమ్ వంశీ కృష్ణ (983/1000) జూనియర్ ఇంటర్ ఎ.సంధ్య (464/470), కె.ప్రణిత శ్రీ (464/470)బీ ఎమ్.డి.ఖలీఫ్ అహ్మద్ 463/470 అత్యధిక మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ఎజిఎమ్ కె.రంగరావు, ప్రిన్సిపాల్ ఎన్.గోకర్ణేశ్వరరావు, షేక్ నాగూర్ మీరావాలి, పి.గణేష్ వైస్ ప్రిన్సిపల్ నీలిమ, అధ్యాపకులు, అభినందించారు. ఈ సందర్భంగా ప్రథమ స్థానంలో ప్రతిభ చూపించినందుకు షేక్ అఫేశాకు ప్రిన్సిపాల్ ఎన్.గోకర్ణేశ్వరరావు, అధ్యాపకులు పారితోషికం రూ.5వేలు బహుమతిగా అందించారు.

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - వన్ టౌన్ : రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కెఆర్.సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం కె.ఆర్.సూర్యనారాయణ అధ్యక్షతన విజయవాడ విద్యాధరపురం లోని సంఘ రాష్ట్ర కార్యాల యంలో జరిగింది. 26 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ సమావేశానికి హాజరైయ్యారు. ఈ సంద ర్భంగా

మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కెఆర్.సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ కుమార్

ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సూర్యనారాయణ మాట్లాడుతూ ఇంకా చెల్లించాల్సిన సుమారు రూ.20 వేల కోట్లు పెండింగ్ పి.ఆర్.సి., ఎరియర్స్, డి.ఎ., ఎస్.ఎల్.ఎస్., పెన్షనరీ బెనిఫిట్స్ బకాయిల చెల్లింపులను ప్రభుత్వం సత్వరమే చెల్లించేందుకు కాలపరిమితితో కూడిన రూట్ మ్యాప్ విడుదల చేయాలని కోరారు. గతంలో ప్రకటించిన నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయించుకున్న కాలపరిమితి అతి త్వరలో ముగియ నుందని, సిపిఎస్/జి.పి.ఎస్. రద్దు - ఓ.పి.ఎస్. పునరుద్ధరణకు ఉద్యోగ సంఘాలతో చర్చలు జరపాలని అన్నారు. అర్హత ఉన్న గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు, ప్రమోషన్ చానల్స్ కల్పించాలని, సర్వీసు రూల్స్ అమలుచేయాలని ఆయన కోరారు. 1వ తేదీన జీతాలు, పెన్షన్ల చెల్లింపు చట్టబద్ధం చేయాలని, ఎన్.ఎమ్.ఆర్. కంటింజెంట్, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ తదితర సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మోడరన్ అకాడమీలో రికార్డు స్థాయి ఫలితాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఇంటర్ ఫలితాలలో నగరంలోని మోడరన్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి రికార్డు నమోదు. చేశారని సంస్థ డైరెక్టర్ సుంకర నాగ పూర్ణిమ తెలిపారు. మొగల్రాజపు రంలోని మోడరన్ అకాడమీలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో చలువాదీ సుకీర్తి 491 మార్కులు, టీ.లీల గోవర్ధన 490 మార్కులు, పి.చందన దుర్గ 489, నాగ లక్ష్మి యశస్వి 489 మార్కులు, కె.జ్ఞాన లక్ష్మి నికిత 486 మార్కులు, పి.మణి తేజ 486 మార్కులు సాధించినట్లు తెలిపారు. జూనియర్ ఇంటర్ లో మోడరన్ అకాడమీ విద్యార్థులు 97 శాతం ఉత్తీర్ణత సాధించారు అని తెలిపారు. ఎంఇసిలో 98 శాతం ఉత్తీర్ణత సాధించారు అని, సిఇసి విభాగంలో 94.5 శాతం ఉత్తీర్ణత సాధించారు అని తెలిపారు. పరీక్షకు హాజరైన వారిలో అధిక శాతం మందికి 450కి పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. గత 38 సమత్సరా లుగా విద్యా వేత్త సుంకర పాపారావు ఆధ్వర్యంలో మోడరన్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు.

త్రివేణి విజయకేతనం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఇంటర్ పరీక్షా ఫలితాలలో పటమట త్రివేణి కళాశాల విద్యార్థినులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ బి.సీతారమిరెడ్డి తెలిపారు. పటమటలోని కళాశాల ఆవరణలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ ఇంటర్‌లో 97 శాతం, జూనియర్ ఇంటర్ లో 92 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపిసిలో 1000 మార్కులకు గానూ తమ విద్యార్థి ఎస్‌కె.ముస్కాన్ 983 మార్కులు, ఎస్.మౌనిక 965 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఎంఇసిలో జ్యోత్స్న 955 మార్కులు, నజీరునీస 951మార్కులు, సిఇసిలో సాయి మనోజ్ 942 మార్కులు సాధించినట్లు తెలిపారు. జూనియర్ ఇంటర్‌లో ఎంపిసిలో 470 మార్కులకు గానూ ఎస్‌కె.సమీరా 460, అబ్దుల్ సమీరా 445, ఎంఇసిలో 500 మార్కులకు శివ దీక్షిత 484, ఈ.సాయి సౌమ్య 482 మార్కులు సాధించినట్లు తెలిపారు. జూనియర్ ఇంటర్ సిఇసిలో జి.భాగ్య శ్రీ 482 మార్కులు, ఎస్.కావ్య 448 మార్కులు, అత్యుత్తమ ప్రతిభ చూపారని అన్నారు. వీటితో పాటు సబ్జెక్టు పరంగా కూడా తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనపరచారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల డైరెక్టర్ వి. సాంబి రెడ్డి, అభినందించారు.

నాగార్జున జూనియర్ కళాశాల విజయదుందుభి

ప్రజాశక్తి - తిరువూరు : ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో తిరువూరు నాగార్జున జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యున్నత మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండో స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపల్ కె.శేషగిరిరావు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గానూ నారాయణపురపు దుర్గాంజలిదేవి 991 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో రెండో స్థానంలో నిలవగా గర్నెపూడి భాగ్యలక్ష్మి 990 మార్కులతో రాష్ట్ర స్థాయిలో మూడవ స్థానం, రామడుగు మేఘన, బత్తుల కావ్యశ్రీ, కొత్తగుండ్ల సాయి మునీస్, సముద్రాల డింపుల్ నిఖిలస్ 989, గంటల దీక్షిత 988 మార్కులు సాధించారని చెప్పారు. 900 మార్కులకు పైగా 102 విద్యార్థులు ఉత్తీర్ణ సాధించారని చెప్పారు. రెండవ సంవత్సరం బైపిసి విభాగంలో 1000 మార్కులకు గానూ గుంటి మణిదీప్ 976 మార్కులు సాధించడంతో పాటు 900 మార్కులకు పైగా ఏడుగురు విద్యార్థులు, సిఇసీలో బి.శ్రావ్య 914 మార్కులు సాధించారన్నారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి విభాగంలో 470 మార్కులకు నారాయణపురపు మౌనిక నాళ్ళ సీత సుస్మిత, దేవిశెట్టి తేజలక్ష్మి, బండి మనోజ్ కుమార్, వేల్పుల త్రివేణిలు 464, 400 మార్కులకు పైగా 89 మంది విద్యార్థులు ఉత్తీర్ణ సాధించారన్నారు. బైపీసీలో 440 మార్కులకు గాను నూతక్కి అన్విత 423 మార్కులు సాధించగా 400 మార్కులకుపైగా ఐదుగురు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు కళాశాల చైర్మన్ దిరిశాల హనుమంతరావు, కరస్పాండెంట్ వేమూరి నాగేశ్వరావు, డైరెక్టర్లు తూముల సూరిబాబు, కె.నరసింహారావు అభినందించారు. **జూనియర్ కళాశాల ఫలితాలు :**తిరువూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలోని బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ఇంటర్మీడియట్ ఫలితాలలో రెండో సంవత్సరం ఎంపిసిలో 100 శాతం, బైపిసి 73 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ అండ్ ప్రధానో పాధ్యాయులు పి.సత్యనారాయణరాజు తెలిపారు. ఎంపీసీలో ఐదుగురు విద్యార్థులు పరీక్షకు హాజరవుగా ఐదుగురు, బైపిసి లో 15 మందికి గానూ 11 మంది పాసైనట్లు చెప్పారు. ఎంపిసిలో కొల్లి శ్రీలేఖ 1000 మార్కులకు గానూ 893 మార్కులతో ఉత్తీర్ణత సాధించగా ఫిజిక్స్‌లో 60కి 60, లెక్కలు టుబిలో 75కి 75 మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచిందన్నారు. నిడిగొండ త్రివేణి 738, జి మహిత 719, ఏ.కీర్తి 671 మార్కులతో మంచి ఫలితాలు సాధించారన్నారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గానూ నిడిగొండ లావణ్య 422, పుల్లారెడ్డి సుస్మిత 419, డి.గీతిక 371, జె.మాధురి 369,.ఎం.భార్గవి 324, మార్కులు సాధించగా బైపిసి విభాగంలో 440 మార్కులకు గానూ పి.నాగ నిఖిత 297, మార్కులతో ఉత్తీర్ణులయ్యారన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించిన విద్యార్థినులను ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు అభినందించారు. తిరువూరు శ్రీనిధి టెక్నో స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఎం.శ్యాంసుందరరావు హాజరై ప్రీ ప్రైమరీ నుంచి ప్రైమరీకి వెళ్తున్న విద్యార్థులకు పట్టాలను అందించి తల్లిదండ్రులకు పలు సూచనలను చేశారు. అందించారు. ఈ సందర్భంగా యూకేజీ విద్యార్థులు చేసిన నత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఎస్.సురేష్ బాబు, కరస్పాండెంట్ ఎం.కిషోర్ బాబు, ప్రిన్సి పల్ ఆర్. వెంకటనారాయణ, హైస్కూల్ ఇన్ ఛార్జ్ పిడి.సునీల్, ప్రైమరీ స్కూల్ ఇన్ ఛార్జ్ జి. పద్మావతి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఇంటర్మీ డియట్ పరీక్ష ఫలి తాల్లో తిరువూరు శ్రీనిధి జూనియర్ కళాశాల విద్యా ర్థులు ప్రభంజ నం సృష్టించినట్లు వేగి శ్రీనివాసరావు తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభా గంలో 470 మార్కులకు గానూ ఎస్.తనుశ్రీ లక్ష్మికి 462 మార్కులతో ప్రథమ స్థానం, బైపిపి విభాగంలో 440 మార్కులకు గానూ 422 మార్కులతో షేక్ రజియానా ప్రథమస్థానంలో నిలిచినట్లు చెప్పారు. ద్వితీయ ఎంపిసి విభాగం లో 1000 మార్కులకు గానూ 989 మార్కులతో షేక్ నిలో ఫర్ ప్రథమ స్థానం, 988 మార్కులతో ఎ.కార్తీక్ ద్వితీయ స్థానం, బైపిసి విభాగంలో డి.ప్రియహాస్నిక 981 మార్కులతో ప్రథమస్థానం, 976 మార్కులతో బి.యామిని సుష్మ ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రిన్సిపల్ వెల్లడించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, ఈఫలితాలు సాధించటానికి కృషి చేసిన ప్రిన్సిపల్‌ను, అధ్యాపక బందాన్ని కళాశాల యాజమాన్యం పసుమర్తి వెంకటేశ్వరరావు, ఊటుకూరు సుబ్ర మణ్యం, పోట్రు నాగేశ్వరరావు, ముత్యాలకిషోర్ బాబు, రంగా నాగేంద్ర బాబు అభినంద నలు తెలిపారు.

శారదా విద్యాసంస్థల హవా

జి.అమల్ జాసన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఇంటర్ పరీక్ష ఫలితాల్లో శారదా విద్యాసంస్థల విద్యార్థులు ఘన విజయం సాధించారు. 470 మార్కులకుగానూ 466 మార్కులు జూనియర్ ఇంటర్ ఫలితాల్లో సాధించి అత్యధిక స్కోరు సొంతం చేసుకున్నారు.. సీనియర్ విద్యార్థుల్లో 1000 మార్కులకు గానూ 989 మార్కులు సాధించి ముందంజలో నిలిచారు. ఈ సందర్భంగా శారద విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వై.రమేష్‌బాబు మాట్లాడుతూ ఇప్పటి పోటీ ప్రపంచంలో మంచి మార్కులు సాధించాలంటే విద్యార్థులు,, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాత్ర చాలా కీలకమని అన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ వై.శారదా దేవి మాట్లాడుతూ తమ విద్యాసంస్థల్లో చక్కని ప్రణాళికతో మారుతున్న పాఠ్యాంశాలకు అనుగుణంగా అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధనలతో ఉత్తమ ఫలితాలు సాధించామని తెలిపారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిలోని ప్రతిభను వెలిగితే ప్రయత్నాలు నిత్యం జరుగుతాయని కళాశాల సలహాదారు ఈఎస్ఆర్కే ప్రసాద్ అన్నారు .కళాశాల జీయం జివి రావు మాట్లాడుతూ వారాంతపు, మాసాంతపు పరీక్షల నిర్వహణ, సందేహాలను నివత్తి , పరీక్షల ఒత్తిడి లేకుండా రాయటానికి దోహదపడుతున్నాయన్నారు. ఇంటర్ ఫలితాల్లో జూనియర్ ఎంపీసీ విద్యార్థులు ఐ.ప్రజ్ఞ 470 మార్కులు గానూ 466, బి.శృతి 465, పివిఎస్ వర్షిని 465 మార్కులు, ఎం.దేవ హర్షిని 465 మార్కులు, జె.శ్వేత 465 మార్కులు, సిహెచ్.శ్రీనిధి 465 మార్కులు, సాధించారు. జూనియర్ బైపిసి విద్యార్థులు ఐ.నమృత 440 మార్కులు గానూ 436, ఎం.కృష్ణ ప్రశాంత్ 434, కె.గాయత్రి 433, షేక్ అఫియా సఫీన్ 433 మార్కులు సాధించారని జిఎం జివి.రావు వివరించారు. సీనియర్ విద్యార్థులు కే .యక్షిత 1000 మార్కులకు గాను 989 మార్కులు, జి రసజ్ఞ 989 మార్కులు, వి.శ్వీ కతాంజలి 987 మార్కులు, బి. శ్రావణి 987 మార్కులు ఈ యశస్విని 984 మార్కులు, జి.అమల్ జాసన్ 984 మార్కులు, టి శేషశాయి గణేష్ 984 మార్కులు, దీన దయాల్ రేవంత్ 984 మార్కులు, బి.నాగదీపిక 983 మార్కులు, కె.వర్ణిక 983 మార్కులు సాధించారని జిఎం.జివి.రావు వివరించారు.

ఐ.ప్రగ్న

కె.యక్షిత

ఐ. నమ్రత

శ్రీ చైతన్య విజయభేరి మోగించింది. రెండో సంవత్సర ఎంపీసీ విభాగంలో 992 మార్కులతో కె. మానస, లహరి అనే విద్యార్థులు రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచారు. బైపీసీ లో షేక్ ఆఫీఫా 992 మార్కులతో ఉత్తమ ప్రతిభ చాటింది. 990 ఆ పై మార్కులు 17 మంది, 985 ఆపైన 247 మంది విద్యార్థులు, 980 ఆ పై మార్కులు 792 మంది, 900 ఆ పై మార్కులు 8551 మంది సాధించారు. అలాగే ప్రథమ సంవత్రస ఫలితాలలో వినూత్న బి. యస్వంత్ నాయక్ అనే విద్యార్థులు 467 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. బైపీసీ లో చల్ల లేఖన 437 మార్కులతో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించింది.

అక్రమంగా మట్టి తవ్వకాలు

• ట్రక్కు రూ.1000 లకు అమ్మకం • పట్టించుకోని అధికారులు

మట్టి తవ్వకాలు చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -నందివాడ : మండలంలోని గ్రామాలలో ఎటువంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా మట్టి తవ్వకాలు చేస్తున్నా సంబంధిత అధికారులు కన్నెత్తి చూడటం లేదని పలు గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చేపల చెరువుల మరమ్మతుల పేరిట ఎటువంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా మట్టి తవ్వకాలు చేసి ట్రాక్టర్ ట్రక్కు రూ.1000లు చొప్పున అమ్మకాలు చేసి సొమ్ము చేసేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టనట్లు వ్యవహరిస్తు న్నారనే విమర్శలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి. వెన్ననపూడి గ్రామంలో చెరువుల మరమ్మతుల పేరుతో ట్రక్కు మట్టిని రూ.1000 నుంచి రూ.1200లకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. ఇక్కడ ఎటువంటి అనుమతులు లేకపోవడం విశేషం. రాత్రి సమయాల్లో ట్రాక్టర్లు మిరిమీరిన వేగంతో పాటు టేపురికార్డులు సౌండ్లతో మట్టి తోలకాలు చేయడం వల్ల ఆ గ్రామంలోని ప్రజలు రాత్రి సమయాల్లో నిద్ర లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ రెవిన్యూ అధికారి అండదండలతో మట్టి తోలకాలు జరుగుతున్నాయని, మట్టి తోలకాల గురించి అధికారుల దష్టికి తీసుకెళ్లినా పట్టించుకున్న

నాధుడే కరువయ్యాడని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. తమిరిశ గ్రామంలోనూ అదే పరిస్థితి నెలకొంది. రాత్రి, పగలు అడ్డు అదుపు లేకుండా పంట, మురుగు కాల్వలు, బోదెల్లో ఆక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.

ఎవరికి అనుమతులు లేవు

గురుమూర్తిరెడ్డి, తహశీల్దార్, నందివాడ

మండలంలో ఎవరికి మట్టి తోలకాలకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు. అదే విధంగా ఇరిగేషన్, డ్రైనేజీ ఎఈలతో పాటు, విఆర్వోలకు అక్రమ మట్టి తోలకాలకు సంబంధించి ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామన్నారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే రెవిన్యూ అధికారులు, విఆర్వోలు, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం.

ప్రభుత్వ లేడి యాంప్తుల్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

బాలత్రిపుర సుందరి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : కార్పొరేట్ కళాశాలకు దీటుగా మచిలీపట్నం ప్రభుత్వ లేడి యాంప్తుల్ జూనియర్ బాలికల కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపర్చారు. వత్తి విద్యకోర్స్‌లో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో 1000 కి 988 మార్కులను మట్టా గాయత్రి సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. జనరల్ ఎంపిసిలో ఏ. బాల త్రిపుర సుందరి 1000కి 980 మార్కులు సాధించి జిల్లా ప్రభుత్వ కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రభుత్వ కళాశాలలో అత్యధిక మార్కులు సాధించి కళాశాల కీర్తిని జిల్లా స్థాయిలో ఎగరవేసిన ఇద్దరు విద్యార్థినిలను కళాశాల మేనేజ్మెంట్ కమిటీ మాజీ కార్యదర్శి కొల్లు శ్రీనివాసరావు సభ్యులు లంకి శెట్టి బాలాజీ, పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వర రావు, పి అనురాధ అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ పి సుందర లక్ష్మి ఆధ్వర్యంలో అధ్యాపకులు చేసిన కషి ఫలితంగా ఇంటర్ మొదటి సంవత్సరంలో 75.3 శాతం, ఇంటర్ రెండవ సంవత్సరంలో 91.5 శాతం ఉత్తీర్ణత సాధించి గత సంవత్సరాల్లో ఉన్న రికార్డును బ్రేక్ చేశారు.

'విజయ క్రాంతి' విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి చల్లపల్లి : ఇంటర్మీడియట్ ఫలితాలలో స్థానిక విజయ క్రాంతి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ఎంపీసీలో వరుసగా ముగ్గురు విద్యార్దులు 470 కుగాను 464 మార్కులు సాదించారని కళాశాల ప్రిన్సిపాల్ దుట్టా శివరామ ప్రసాద్ తెలిపారు. ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన విజయ క్రాంతి విద్యార్ధులు తుటారం సాత్విక, 464/470, మత్తి ఓజస్విత 464/470 , సుదాని పుర్విత 464/470, ముద్దినేని చార్మి, 463/470, మత్తి మౌనిక463/470 మార్కులు సాధించారన్నారు.



వసతిగృహ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఉపకులపతి రాంజీ

వసతి గృహ నిర్మాణం పరిశీలన

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వవి ద్యాలయం ఆవరణలో నిర్మిస్తున్న బాలికల వసతి గృహం నిర్మాణ పనులను ఉపకులపతి ఆచార్య కె రాంజీ శని వారం పరిశీలించారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి తీసుకురాలని, ఆ దిశగా పనులు చేపట్టా లని ఆదేశించారు. 14.62 కోట్లతో జి ప్లస్ వన్ భవనం మూడు వందల మంది బాలికలకు వసతి సౌకర్యం కల్పించాలని లక్ష్యంగా నిర్మాణం చేపడుతున్నారు.

80 శాతం ఉత్తీర్ణత : ఎంఇఓ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని అంగలూరు ప్రభుత్వ బాలికల పాఠశాల ప్లస్ ఇంటర్మీడియట్ విద్యార్థులు ఫలితాలలో 80 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓలు జి జగన్ మోహన్‌రావు, జి గోపాలరావు శనివారం తెలిపారు. మొదటి సంవత్సరం సిఇసి గ్రూప్లో పదిమంది పబ్లిక్ పరీక్షలు రాయిగా 8 మంది పాస్ కాగా ఇద్దరు ఫెయిల్ అయినట్లు తెలిపారు. అలాగే రెండవ సంవత్సరం 14 మంది పబ్లిక్ పరీక్షలు వాయిదా పదిమంది పాస్ కాగా ముగ్గురు ఫెయిల్ అయినట్లు తెలిపారు.

'వికెఆర్' కళాశాల ప్రభంజనం

ప్రజాశక్తి-గన్నవరం : ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో గన్నవరం వికెఆర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు తెలిపారు. శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో తమ విద్యార్థులు టాప్ ర్యాంకులు సాధించారని చెప్పారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసి విద్యార్థిని యశస్వి 976/1000 సాధించి కళాశాల ప్రతిష్టను నలుదిశలా ఇనుమడింప చేశారని తెలిపారు. కళాశాలలో 92 శాతం ఫలితాలు సాధించారని తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో హర్షిని 973/1000 మార్కులు సాధించింది. సీఈసీలో దివ్య సాయి ప్రవల్లిక 928/1000, హెచ్ఈసి లో గీత 759/1000 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారని వివరించారు. మొదటి సంవత్సరం ఎంపిసిలో 470 మార్కులకు 418 మార్కులు గుణశేఖర్ అనే విద్యార్థి సాధించి కళాశాల టాపర్ నిలిచారని తెలిపారు.బైపీసీలో వేప్సిత 415, సీఈసి లో 423/500 మార్కులు, హెచ్ఇసిలో సాత్విక 401/500 మార్కులు సాధించి టాపర్లుగా ఉన్నారని తెలిపారు. ఉత్తమ ఫలితాల సాధనకు పాటుపడిన అధ్యాపకులు, విద్యార్థులను కళాశాల యజమాన్య కమిటీ అధ్యక్షులు వెంకట్ మొట పర్తి, కార్యదర్శి జి ఎస్ ఎల్ ఎన్ ప్రసాద్ అభినందించినట్లు తెలిపారు.

చైతన్య కళాశాల ఉత్తమ ఫలితాలు..

ఇంటర్ ఫలితాల్లో చైతన్య కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ద్వితీయ సంవత్సరం ఇంటర్ ఎంపీసీలో షేక్ షబీనా 980/1000, బైపీసీలో మేఘన 967/1000, సీఈసీలు స్వప్న 899/1000 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారని చెప్పారు. మొదటి సంవత్సరంలో ఎంపీసీలో శ్రీ సాయి మన్విత , బైపీసీలో హరిణి 430 పైబడి మార్కులు సాధించారన్నారు.

అలాగే ఇంటర్ ఫలితాల్లో గన్నవరం ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థులు 50 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ గొట్టం రవికుమార్ తెలిపారు. సీనియర్ బైపిసి లో జీసస్ గ్లోరీ 957/1000, ఎంపీసీలో లక్ష్మి పూజిత 846/1000, జూనియర్ ఎంపీసీలో దివ్య 449/470, బైపీసీలో మౌనిక 427/470 మార్కులు సాధించినట్లు తెలిపారు.

'శ్రీవిశ్వశాంతి' విద్యార్థుల ప్రతిభ

తుమ్మలచర్ల హారిక

ప్రజాశక్తి ఉయ్యూరు : ఇంటర్మీడియట్ ద్వితీయ పరీక్ష ఫలితాల్లో శ్రీవిశ్వశాంతి జూనియర్ కళాశాల విద్యార్థిని తుమ్మలచర్ల హారిక ఎంపీసీ గ్రూపులో 989 మార్కులు సాధించి టౌన్ ఫస్టు నిలిచింది. చిన్నప్పటినుంచి చదువులో చురుకుగా ఉంటూ పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన హారిక పదవతరగతిలో 589 మార్కులు సాధించింది. ఇటీవల జరిగిన జేఈఈ మెయిన్స్ ఫ స్ట్ సెషన్లో 99.93శాతం మార్కులు కైవసం చేసుకుంది. ఏపీఆర్ జేసీలో స్టేట్ సెకండ్ ర్యాంక్ ఉత్తమ మార్కులు సాధించిన హారికను శ్రీవిశ్వశాంతి విద్యాసంస్థల చైర్మన్ మాదల సుబ్రమణ్యేశ్వ రరావు, డైరెక్టర్ సూర్యశేఖర్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

స్వయం ఉపాధి రుణాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : 2025-26 ఆర్థిక సంవత్సరంకు సంబంధించి కృష్ణాజిల్లాలో గల నిరుపేద ఎస్‌సి కులమునకు చెందిన అభ్యర్థులు జీవనోపాధికై వివిధ స్వయం ఉపాధి పథకాలు (బ్యాంకు లింక్డ్) రుణాలు పొందుటకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలక్టర్, కృష్ణాజిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార సంఘం లిమిటెడ్ చైర్మన్ డికె.బాలాజీ సూచించారు. అభ్యర్థులు 21 సం సంవత్సరములు నుండి 50 సంవత్సరాలు మించి ఉండరాదన్నారు. ఈ నెల 14 తేదీ నుండి మే 10 తేదీ లోపు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

కంప్యూటరీకరణ ద్వారా మూల్యాంకనం

• బిఇడి మొదటి సెమిస్టర్‌లో ప్రయోగం

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : బిఈడి మొదటి సెమిస్టరు పరీక్షల మూల్యాంకనం కంప్యూటరీకరణ ద్వారా నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కే. రాంజీ తెలిపారు. బీఈడీ మొదటి సెమిస్టర్ పరీక్షలు మార్చి నెలలో నిర్వహించారు. ఈ పరీక్షా ఫలితాలను త్వరితగతిన ప్రకటించడం కోసం పరీక్షా పత్రాల మూల్యాంకనం కంప్యుటరికరణ పద్ధతి ద్వారా చేయాలని నిర్ణయం తీసున్నా మన్నారు. ఈ మేరకు ప్రయోగాత్మకంగా ముల్యాంకనాన్ని ప్రారంబించారు. ఈ పద్ధతి వల్ల ఎలాంటి పొరపాట్లకు తావు ఉండదని, ఫలితాలు సత్వరం ఇవ్వడానికి అవకాశం ఉంటుందని చెప్పారు.

ఘనంగా మారెమ్మ తల్లి జాతర

ప్రజాశక్తి-చల్లపల్లి : మండలం పరిధిలోని లక్ష్మీపురం శివారు చింతలమడలో గ్రామ దేవత శ్రీ మారెమ్మ తల్లి జాతర మహోత్సవం ఘనంగా జరిగింది. శనివారం అమ్మవారిని నియోజ కవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ దర్శించుకుని పూజలు జరిపించుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుడివాక శివరావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఐటీ కో-ఆర్డినేటర్ సూదాని నందగోపాల్, సూదాని సత్యనారాయణ, శీరం మురళీకృష్ణ పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి - చందర్లపాడు : ప్రతి గర్భిణీ స్త్రీ పౌష్టిక ఆహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్.కె.ఇష్రత్ పేర్కొన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 7వ పౌష్టికాహార పక్షోత్సవాలను ఈ నెల 8 తేదీ నుండి 22 తేదీ వరకు మండలంలోని ప్రతి అంగన్వాడీ సెంటర్లలో గ్రామాల వారీగా జరగనున్నాయని అన్నారు. మండలంలోని కోనాయపాలెం అంగన్వాడీ సెంటర్‌లో పౌష్టికాహార పక్షోత్సవాలా కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్తలు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.కె ఇష్రత్ మాట్లాడుతూ గర్భస్థ దశ నుండి రెండు సంవత్సరాల పాటు పౌష్టికాహారం తీసుకోవడానికి శ్రద్ధ వహించేలా అవగాహన కల్పించాలన్నారు. తల్లి బిడ్డలకు ఇచ్చే పాల నుంచే అన్ని రకాల పోషకాలు ఎదుగుదలకు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎస్.కె.ఇష్రత్, అంగన్వాడీ కార్యకర్తలు సునీత, నాగమణి, రత్నమ్మ, హైమావతి ఆయా వెంకటనర్సమ్మ, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

ఆర్‌కె కళాశాలలో నేషనల్ కాన్ఫరెన్స్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో ఇంటర్నల్ క్వాలిటీ ఎస్యూరెన్స్ సెల్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జరుగుతున్న నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ అడ్వాన్స్ ట్రెండ్స్ ఇన్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా సిఎస్‌సిహెచ్‌ఒ డి.కె.కోటేశ్వరరావు, కోఆర్డినేటర్ డాక్టర్ మంజునాథ్.బి ఐక్యు ఎసి కోఆర్డినేటర్ డాక్టర్ హరీష్ ఆధ్వర్యంలో సదస్సు ప్రారంభించారు. ఈ సదస్సులో వివిధ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సుమారు 200 మంది పైగా పాల్గొని వారి సాంకేతికతను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామకృష్ణయ్య, వైస్.ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.సాయిరాం, వివిధ విభాగ అధిపతులు పాల్గొని మాట్లాడుతూ ఇప్పుడు వేగాన్ని అందుకున్న సాంకేతికతను అందుకోవాలంటే ఒక్కరి వల్ల మాత్రం కాదని అది సమిష్టిగా కృషి చేస్తేనే సాధ్యమవుతుందని అన్నారు. ఇందులో మెలకువలు అంది పుచ్చుకోవడానికి పరిగెత్తవలసిన అవసరం ఉందని తెలిపారు.

నాసాలో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఇండియన్ నేషనల్ టాలెంట్ చర్చ్ ఒలంపియాడ్ 2 ఎన్‌టి 50 లెవెల్ పరీక్షలలో విద్యార్థులు గ్రాండ్ ప్రైజ్ లాప్టాప్, ఫస్ట్ ప్రైజ్ ట్యాబ్‌తో పాటు ఇంకా ఎన్నో బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాతయ్య ఈ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విద్యార్థిని, విద్యార్థులను సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ విద్యతో మానవ ప్రమాణాలు, నైతిక విలువలు పెరగాలని జీవితంలో శ్రమతో కూడిన ఎన్నో ఊహించని శిఖరాలను అందుకోవాలని అందరికీ ఆదర్శప్రాయంగా నిలవాలని తెలియజేస్తూ విద్యార్థినీ విద్యార్థులకు మరియు శ్రీ చైతన్య యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ఎం మురళీకష్ణ, ఆర్ ఐ వినోద్, ప్రిన్సిపాల్ జి. పూర్ణచంద్రరావు, జి. కౌసల్యాదేవి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వినూత్న ఆలోచనలతోనే సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి - తిరువూరు : విద్యార్థులు మూస పద్ధతిని అనుసరించకుండా వినూత్న ఆలోచనలు చేస్తేనే సమాజంలో నెల కొననున్న సస్యలకు తగు పరిష్కారం చూపగల్గు తారని పల్లె సజన స్వచ్ఛంద సంస్థ నిర్వాహ కులు బ్రిగేడియర్ పోగుల గణేశం అన్నారు. చిన్న శోధయాత్రలో భాగంగా మండలంలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. పల్లెలను సందర్శించి, వాటిల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి వినూత్న పద్ధతులను సూచించడమే తమ సంస్థ లక్ష్యమని ఆయన తెలిపారు. సికింద్రాబాద్ ప్రధాన కేంద్రంగా 2011 నుండి తమ సంస్థ పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.ఆది లక్ష్మి, ఉపాధ్యాయులు సాయిరాం, రాంప్రదీప్, రామారావు, సుదర్శన్, సాంబశివరావు, వెంకటేశ్వర్లు, రాము పాల్గొన్నారు.

ఉపాధి కార్మికుల బకాయిలు విడుదల చేయాలి

ప్రజాశక్తి - ఏ.కొండూరు : పన్నెండు వారాల నుండి ఉపాధి కార్మికులకు రావలసిన కూలి డబ్బులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పానేం ఆనందరావు డిమాండ్ చేశారు. ఏ.కొండూరు మండలం, కృష్ణారావుపాలెం గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కార్మికుల వద్దకు వెళ్లిన ఆనందరావు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 12 వారాలుగా పనిచేస్తున్నా ఒక రూపాయి కూడా రాలేదని, రెక్కాడితే గానీ డొక్కాడే మాకు డబ్బులు పడకపోతే ఏంతిని పనిచేయాలని కూలీలు ఆనందరావుకు మొరపెట్టుకున్నారు. మండుటెండలో పని చేస్తున్న తమకు కనీసం నీడ సౌకర్యం కూడా లేదని, మంచినీళ్లు కూడా లేవన్నారు. ఏ.కొండూరు మండలంలోని నాలుగు కోట్ల 10 లక్షల రూపాయలు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేసి కూలీలకు అందజేయాలని ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 12 వారాలుగా డబ్బులు లేకపోతే కూలీలు ఎలా బతుకుతారని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వాలు ఉపాధి కూలీల సమస్యలను పట్టించుకునే పరిస్థితిలో లేవన్నారు. నేల గట్టిగా ఉండటంతో కూలీలకు పని సాగట్లేదని, కొలతలతో సంబంధం లేకుండా కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని, కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలని, పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో మేట్లు నల్లమోతు ఎస్తేరు రాణి, ఎస్.కె.ఖాజాబీ ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ చట్టం ప్రమాదం : సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

నిరసనలో పాల్గొన్న నారాయణ, కోటేశ్వరరావు, తదితరులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పార్లమెంట్‌లో మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ చట్టం దేశానికి చాలా ప్రమాదకరమని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ స్పష్టం చేశారు. వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా చేడుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా శనివారం నగర సమితి ఆధ్వర్యంలో విజయవాడలోని పంజాసెంటర్‌లో నిరసన తెలిపారు. మైనార్టీ హక్కులను పరిరక్షించాలని మైనార్టీ నాయకులు పెద్దఎత్తున నినాదాలు చేపట్టారు. ఈ సందర్భంగా కె నారాయణ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో ప్రాంతీయ పార్టీలు కనుమరుగయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని దీనిపై బీజేపీ పాలకులు దృష్టి పెట్టారని తెలిపారు. ఇందులో భాగంగా అన్ని రాజ్యాంగ వ్యవస్థలపై ఆధిపత్యాన్ని చలాయిస్తున్నారని చెప్పారు. అన్ని అంశాలలో మోడీకి సపోర్టు చేస్తామనని చెప్పడం సిగ్గుచేటన్నారు. రాజ్యాంగం సవాల్ లో భాగంగా చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ బీజేపీకి లొంగిపోయారని రాబోవు రోజుల్లో దేశాన్ని గుప్పెట్లో పెట్టుకునే ప్రమాదం ఏర్పడుందని అన్నారు. వక్ఫ్ సవరణ చట్టంపై మూడు సవరణలు ఇచ్చామని చంద్రబాబునాయుడు చాలా గొప్పగా చెప్పుకుంటున్నాడని ఇచ్చిన సవరణలు కేంద్రం ఆమోదంచలేదని అన్నారు. ఇచ్చిన సవరణలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజ్యాసామ్యవాదులు, లౌకికవాదులు, మైనార్టీలందరు కమ్యూనిస్టులకు, కాంగ్రెస్ పార్టీల తరపున నిలబడాలని రాబోవు రోజుల్లో ఈ దేశాన్ని కాపాడుకునేందుకు ఇండియా కూటమికి మద్దతు పలకాలని కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ దేశ వ్యాప్తంగా చేపట్టిన నిరసనలతో కేంద్రం దిగిరాకపోతే భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రకటించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ నగర సమితి కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు, ఇన్సఫ్ నాయకులు ఎస్.కె అప్సర్, నగర కార్యదర్శి వర్గ సభ్యులు బుట్టి రాయప్ప, తాడి పైడియ్య, పంచదార్ల దుర్గాంబ, కొట్టు రమణారావు, కార్యవర్గ సభ్యులు రమణ బాబు,సింగ రాజు సాంబశివరావు, స్థానిక పార్టీ నాయకులు పైడి కత్తుల రాము, పాల్గొన్నారు.

సచివాలయాల్లో కేటగిరీల ఏర్పాటులో అన్యాయం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : వార్డు సచివాలయాల్లో టెక్నికల్ పోస్టుగా నియమించబడిన వార్డు ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలకు ఎడ్యుకేషన్‌ను తొలగించి విధులకు దూరం చేయడం అన్యాయమని ఆంధ్రప్రదేశ్ వార్డు ఎడ్యుకేషన్ సెక్రటరీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సురేష్ కుమార్, చెన్నారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడలో శనివారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ డిగ్రీలో కంప్యూటర్ సైన్స్ అర్హతతో ఉన్న వారికి భవిష్యత్తులో కనీసం జూనియర్ అసిస్టెంట్‌గా కూడా అవకాశం లేని పదోన్నతిని చూపిస్తున్నారన్నారు. టెక్నికల్ పోస్టుగా నియమించి పోస్ట్ ఇవ్వకపోవడం ఒక సమస్య అనుకుంటే అసలు భవిష్యత్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా కూడా అవకాశం లేని నాన్ టెక్నికల్ పోస్ట్‌లుగా ప్రమోషన్ ఛానల్స్ చూపించడం వల్ల అన్యాయానికి గురవుతారని చెప్పారు. ప్రమోషన్ ఛానల్‌ను తక్షణమే సవరించి వార్డు ఎడ్యుకేషన్ సెక్రటరీగా గుర్తించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లే వరకు పోరాడుతామన్నారు.

ఆదివారం కూడా పన్ను చెల్లింపులకు అవకాశం

ప్రజాశక్తి - విజయవాడ : ఆదివారం కూడా పన్ను చెల్లింపుక కల్పించినట్లు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ (డిసిఆర్) జి.సృజన తెలిపారు. ఈ మేరకు ఆమె శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ... విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో 13 కాష్ కౌంటర్లను అందుబాటులో ఉంచామన్నారు. ఇంటిపన్ను, ఖాళీ స్థలాల పన్ను బకాయిలు ఏక మొత్తంలో చెల్లించినచో వడ్డీపై 50 శాతం రాయితీని పొందొచ్చని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి (2025 -26) ఇంటి పన్ను, ఖాళీ స్థలాల పన్ను ఏక మొత్తంలో చెల్లించినచో ఐదుశాతం రాయితీని పొందవచ్చని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సకాలంలో పన్ను చెల్లింపులు చేయాలని కోరారు.

పోషన్ పక్వాడ కార్యక్రమం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మైలవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు ఈలప్రోలు సెక్టార్ పరిధిలోని 24 అంగన్వాడీ కేంద్రాల్లో సెక్టార్ సూపర్వైజర్ ఆదేశాల మేరకు పోషన్ పక్వాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సెక్టార్ సూపర్వైజర్ జి.రమాదేవి తెలిపారు. ఇందులో భాగంగా శనివారం కొండపల్లి డంపింగ్ యార్డ్ దగ్గర పోషన్ పక్వాడ కార్యక్రమం వెయ్యి రోజుల ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ కార్యక్రమం చేపట్టారు. **వత్సవాయి :** ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిసరాలు పరిశుభ్రత పాటించాలని పెనుగంచిప్రోలు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉషారాణి అన్నారు. పెనుగంచిప్రోలు అనిగండ్లపాడు గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల్లో హ్యాండ్‌వాష్ కార్యక్రమం చేపట్టారు.

పాడి రైతులకు బోనస్ పంపిణీ

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని ముండ్ల పాడు గ్రామంలో స్థానిక పాలక కేంద్రంలో పాలు పోసే పాడి రైతులకు భువనేశ్వర్ పంపిణీ చేశారు. మొత్తం 125 మంది రైతులకు 3 లక్షల పదివేల రూపాయలు బోనస్ సందర్భంగా నగదును అందజేశారు. పాలకేంద్రం చైర్మన్ కొత్తపల్లి రమణాదం వైస్ ఎంపీపీ గుంటుపల్లి వాసుకార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు.

కొత్త బోర్లు ఏర్పాటు

ప్రజాశక్తి - వన్ టౌన్ : 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు మహంతిపురం ప్రాంతంలో ముంజరైన కొత్త బోర్లు పనులను శనివారం కార్పొరేటర్ బోయి సత్యబాబు గొల్లపాలెం గట్టు క్వారీలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు చర్యలు భాగంగా డివిజన్లో పాడైపోయిన బోర్లను మరమ్మతులు చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైన చోట కొత్త బోరింగుల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐ శ్రీనివాసరావు, సిపిఎం నగర కమిటీ సభ్యులు పి.రాజు, స్థానిక పెద్దలు గురుమూర్తి. ఎండి హకీమ్. నాగరాజు కొయ్య. ఏ దుర్గాదేవి. ఎస్ డి భాష పాల్గొన్నారు.

డిపో సమస్యలపై ధర్నా

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట డిపోలో పలు సమస్యలపై ఎంప్లాయిస్ యూనియన్ డిపో కమిటీ ఆధ్వర్యంలో శనివారం గేట్ ధర్నా నిర్వహించారు. ముఖ్యంగా డిపో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ మొండి వైఖరి, యూనియన్ పక్షపాత వైఖరి, అక్రమ ఓడీలు, చార్ట్ బుకింగ్ దగ్గర జరుగుతున్న అవకతవకలు పలు సమస్యలపై నిరసన గళం వ్యక్తం చేశారు. డిపోలో కొత్త రూట్‌లు తీసుకురావాల్సింది పోయి ఉన్న సర్వీసులను తొలగించడానికి డిపో మేనేజర్ అవలంబిస్తున్న చర్యలను ఎంప్లాయిస్ యూనియన్ ఖండిస్తుందన్నారు. డిపోలో సమస్యలపై ఉన్నత అధికారులకు పలుమార్లు తెలియజేసినా ఎటువంటి చర్యలు తీసుకోక పోవడంతో ధర్నా చేపట్టినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్య క్షులు కళ్యాణం కష్ణా రావు, డిపో కార్యదర్శి ఎ ఆనంద్, కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా సిలువ మార్గం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో జగ్గయ్యపేట ఆర్.సి.యం చర్చి ఫాదర్ రెవరెండ్ గుడిసె జయరాజు ఆధ్వర్యంలో శనివారం సిలువ మార్గం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్దేశించిన 14 స్థలాల్లో విశ్వాసులు సిలువను మోసుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ జయరాజు మాట్లాడుతూ యేసు క్రీస్తు 2 వేల సంవత్సరాలకు పూర్వం దివి నుండి భూమికి పాపుల రక్షణ కొరకు కన్య మరియ గర్భాన జన్మించారని, నేనే మార్గం, సత్యం, జీవం అని బోధించారని ఆయన బోధనలు ఆచరణీయమని తెలిపారు.

నేడు గురుకుల ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి - చందర్లపాడు : గురుకుల విద్యాలయాల్లో (డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులాలు) 2025-26 విద్య సంవత్సరానికి గానూ 13న ప్రవేశ పరీక్ష డా.బి.ఆర్ అంబేద్కర్ పాఠశాల ముప్పాళ్ళ గ్రామంలో నిర్వహించనున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. బాలబాలికలకు ఐదు, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు ఈ పరీక్ష ఉంటుందన్నారు. ఇప్పటికే హాల్ టికెట్లను విడుదల చేశామని, 5వ తరగతి వారికి ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, ఇంటర్ 2 నుంచి 4.30 గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. హాల్ టికెట్లు http:apbragcet.apcfss.in వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని, విద్యార్థులు హాల్ టికెట్లతో పాటు ఆధార్ కార్డు, బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తీసుకురావాలని సూచించారు.

ఘనంగా శ్రీలంకమ్మ అమ్మవారి జాతర



పూజలు చేస్తున్న విక్కుర్తి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు

భక్తులకు ఉచిత మజ్జిగ అందజేస్తున్న మండలి వెంకట్రాం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో ఉన్న శ్రీలంకమ్మ అమ్మవారి వార్షిక జాతర ఘనంగా జరిగింది. జాతరను పురస్కరించుకొని శనివారం తెల్లవారుజాము నుండి జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి కి మొక్కుబడులు తీర్చుకున్నారు. అమ్మవారి జాతర పురస్కరించుకొని గత ఏడు రోజుల నుండి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి పసుపు కుంకుమలు చీర సారే అందుకొని శనివారం ఉదయం అమ్మవారు ఆలయానికి చేరుకున్న అనంతరం జాతర ప్రారంభమైంది. భక్తులు కట్టబిందెలు ఇచ్చి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఘటం బిందెలు నెత్తిన ఎత్తుకొని గారెల దండలు మెడలో వేసుకొని రంగులు చల్లుకుంటూ డప్పు వాయిద్యాలతో కోలాహలంగా మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి విద్యాశ్రీ ఆధ్వర్యంలో సీఐ యువకుమార్ పర్యవేక్షణలో ఎస్సై శ్రీనివాస్ తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాస్ ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. శ్రీ లంకమ్మ అమ్మవారి వార్షిక జాతరను పురస్కరించుకొని ఆలయానికి విచ్చేసే భక్తుల దాహార్తిని ఆకలిని ఇచ్చేందుకు రాజకీయ పార్టీలు పలు సేవా సంస్థలు కషి చేశాయి. అందులో భాగంగా ఆలయ అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో 7000 మందికి అన్నసంతర్పణ నిర్వహించగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ ఆధ్వర్యంలో 12 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లుగానే ఈ ఏడాది కూడా మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ చేతుల మీదుగా ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఘంటసాల ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, దేవరపల్లి సర్పంచ్ మండలి ఉదయభాస్కర్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు పాల్గొన్నారు. అదే విధంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అవనిగడ్డ బ్రాంచ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు తమ కుటుంబ సభ్యులతో అమ్మవారిని సందర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు

అధ్వానంగా ఉన్న రహదారి

అధ్వానంగా రహదారులు

- ప్రయాణీకుల ఇబ్బందులు

ప్రజాశక్తి-పమిడిముక్కల : పమిడిముక్కల మండలంలో రోడ్ల అధ్వానంతో ప్రజలు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని అగ్నిపర్రు-వీరంకిలాకు, అమ్మినపర్రు- కూడేరు రహదారులు అధ్వానంగా ఉన్నాయి. ఈ గోతుల రోడ్లలలో ప్రయాణీస్తూ ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల తరలించాలన్నా, విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటేనే ఈ అధ్వాన్న రహదారులపై కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనారోగ్యంతో ఉన్నవారు ఆస్పత్రికి వెళ్లాలన్నా చాలా అవస్థలు పడుతున్నారు.అధికారులు ఆర్ అండ్ బి రహదారులు, పంచాయతీ రహదారులు నిర్మాణాలు పూర్తి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మాట్లాడుతున్న కొనకళ్ల నారాయణరావు

గోమరణాలపై అసత్య ప్రచారం తగదు : కొనకళ్ల

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : టిటిడి గో మరణాలపై భూమన కరుణాకర్ రెడ్డి అసత్య ప్రచారం చేస్తూ మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్రలు చేస్తున్నారని, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్, కృష్ణా జిల్లా టిడిపి అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు అన్నారు. శనివారం స్థానిక పార్లమెంటు కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో నారాయణ రావు మాట్లాడుతూ గోశాలలో 100 ఆవులు చనిపోయినట్టు కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవం అన్నారు. గోశాలలోని ఆవులు వద్ధాప్యం డెలివరీ సమయంలో వ్యాధులతో నెలకు సగటున పది ఆవుల వరకు మత్యువాత పడుతుంటా యన్నారు. ఇవి గత ఐదేళ్ల గణాంకాలు చూస్తే స్పష్టం అవుతుందన్నారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి , జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామకష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : హనుమాన్ జయంతి వేడుకలు శనివారం మచిలీపట్నంలో ఘనంగా జరిగాయి. మచిలీపట్నం బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో జవారుపేట రామకృష్ణ పబ్లిక్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు సరస్వతి పూజ నిర్వహించి రామాయణ, మహాభారత కావ్యాల పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సేవా సంఘం ఉపాధ్యక్షుడు, ఏ ఆర్ కె మూర్తి మాట్లా డుతూ సంస్కతి, సాంప్రదాయాలను మరింత ముందుకు తీసుకువెళ్తూ ధర్మ పరిరక్షణలో భాగస్వాములు అవ్వాలని కోరారు. శ్రీ రామకష్ణ పబ్లిక్ స్కూల్ అధినేత సిహెచ్ రామకష్ణారావు విద్యార్థినీ విద్యార్థులకు మన సంస్కతి సాంప్రదాయాలను తెలిపే విధంగా కషి చేస్తున్నందుకు అభినందించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు, వింజమూరి శివరాం, పి. వి. ఫణి కుమార్, మోపర్తి సుబ్రమణ్యం, జి ఎస్ ఆర్ శర్మ, స్కూలు ఉపాధ్యాయులు సంధ్యారాణి పాల్గొన్నారు.

వృత్తి విద్యా కోర్సులతో మెరుగైన భవిష్యత్తు

ప్రజాశక్తి-ఉయ్యూరు : వృత్తివిద్యా కోర్సులు నేర్చుకోవడం వల్ల విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు ఉంటుందని ఉయ్యూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి శ్రీనివాసరావు అన్నారు. 2024- 2025 సంవత్సరంలో ఐటీ/ఐట్స్ 10 వత రగతి పూర్తిచేసిన విద్యార్థులకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో శనివారం ఇంటర్నషిప్లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు వెడ్డింగ్ కార్డు, బర్త్ డే కార్డులు ఎడిటింగ్, ఫ్లెక్సీ ప్రింటింగ్, డిజై నింగ్లో శిక్షణ నిచ్చారు. ఐటీ ట్రేడ్ అధ్యాపకురాలు ఆర్ సురేఖ పర్యవేక్షించారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు నగర పంచాయతీ ఆధ్వర్యంలో ప్రధాన సెంటర్లో ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన చలువ పందిరి, చలివేంద్రాన్ని చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ శనివారం ప్రారంభిం చారు. కౌన్సిలర్లు, వెంకటలక్ష్మి, పలియాల శ్రీనివాసరావు, కమిషనర్ పి వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు గుర్నాధరావు, చిరంజీవి నరేశ్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం పునాదిపాడు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పెనమలూరు ఎంఎల్ఎ బోడే ప్రసాద్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి కష్ణా జిల్లా ప్రచార కమిటీ కో.ఆర్డినేటర్, పెనమలూరు నియోజకవర్గ నాయకులు పులి కామేశ్వరరావు, అనుమోలు ప్రభాకర్, రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు - అవనిగడ్డ ప్రధాన రహదారి నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని కోడూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు మర్రె గంగయ్య అన్నారు. శనివారం కోడూరు - అవనిగడ్డ రోడ్డు నిర్మాణ పనులను కోడూరు మండల జనసేన పార్టీ నేతలు పరిశీలించారు. జనసేన జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, పార్టీ నేతలుజరుగు పోతురాజు పూతబోయిన కరుణ కుమార్, పూతబోయిన సీతారత్న సాయిబాబు, కడవకొల్లు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ కళాశాలలో 87 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం జనరల్ కోర్సులలో 92 మందికిగాను 80 మంది ఉత్తీర్ణులై 87 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రధాన ఆచార్యులు కే ఏ ఎస్ వి ప్రసాద్, ఇన్చార్జి ప్రిన్సిపాల్ డి సుధాకర్ బాబు తెలిపారు. మొదటి సంవత్సరం జనరల్ కోర్సులో 106 మంది హాజరవుగా ఆరుగురు పీహెచ్సీ విద్యార్థులు పరీక్షా ఫలితాలు పెండింగ్లో ఉండటం 100 మందికి 81మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయినట్టు వివరించారు. అలాగే వత్తి విద్యా కోర్సుల విభాగంలో మొదటి సంవత్సరం 78 మందికి 75 మంది పాస్ అవటంతో 96 శాతం ఉత్తీర్ణత సాధించామని, రెండవ సంవత్సరం 45 మందికి 44 మంది పాసై 98 శాతం ఉత్తీర్ణత పొందినట్టు వివరించారు.

ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 1000కి 942 మార్కులు సాధించి కాపు దాసి శ్రీలేఖ (పెనుమత్స), బైపిసి గ్రూపులో 973/1000 కంచర్ల మురళీధర్ (అయ్యంకి), సీఈసీ గ్రూపులో ఎం సలోమి 864/1000 విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారన్నారు. అలాగే మొదటి సంవత్సరం జనరల్ గ్రూప్ లో ఎంపీసీ విద్యార్థిని జుజ్జవరపు సింధు 453, సీఈసీ విద్యార్థిని వి సుజిత 454, హెచ్ ఇ సి గ్రూప్ లోవీరంకి గాయత్రి 432 సాధించినటుల తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో 'ఎస్‌విఎల్' ప్రభంజనం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇంటర్మీడియట్ బోర్డ్ విడుదల చేసినపబ్లిక్ పరీక్ష ఫలితాలలో అవనిగడ్డకు చెందిన ఎస్వీఎల్ క్రాంతి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ప్రభంజనం సృష్టించారు. కళాశాలకు చెందిన అల్లం శెట్టి లిఖిత ఇంటర్ సెకండియర్ ఎంపీసీలో 1000 మార్కులకు గాను 988 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు తెలిపారు.అలాగే కళాశాలకు చెందిన విశ్వ శెట్టి సుజాత కూడా ఎంపీసీ సెకండ్ ఇయర్లో 1000 మార్కులకు గాను 988 మార్కులు సాధించగా, ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విద్యార్థి మాచవరపు శరణ్య శ్రీ 470 మార్కులకు గాను 464 మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ చెప్పారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్‌తో పాటు ప్రిన్సిపాల్ ఎన్వి నాగేశ్వరరావు, కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల జిల్లాలో ద్వితీయ స్థానం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ వి నరసింహారావు తెలిపారు. జిల్లాలో 9 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉండగా అవనిగడ్డ జూనియర్ కళాశాలకు పరీక్ష ఫలితాల్లో ద్వితీయ స్థానం రావడం గొప్ప విశేషం అన్నారు. తమ కళాశాలకు చెందిన ఇంటర్ సెకండియర్ బైపిసి విద్యార్థి కే మేఘన సంధ్య 1000 మార్కులకు గాను 954 మార్కులు సాధించి జిల్లాలో ద్వితీయ స్థానం సాధించడంతోపాటు కళాశాలలో ప్రథమ స్థానం సాధించినట్లు చెప్పారు. పీత పల్లవి బైపీసీలో జిల్లాలో తతీయ స్థానం సాధించగా తమ కళాశాలకు చెందిన ఎంపీసీ సెకండియర్ విద్యార్థి కే సూర్య ప్రకాష్ 937 మార్కులు సాధించి తమ కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చినట్లు చెప్పారు. కాగా అవనిగడ్డ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్ విద్యార్థులు కూడా నూటికి నూరు శాతం ఫలితాలు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సింహాద్రి రవీంద్రబాబు తెలిపారు. తమ కళాశాలకు చెందిన సిఇసి గ్రూప్ మొదటి సంవత్సరం విద్యార్థులు 8 మంది పరీక్షలు రాయిగా ఎనిమిది మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. అదేవిధంగా సెకండ్ ఇయర్ లో ఐదుగురు విద్యార్థులు పరీక్షలు రాయిగా నలుగురు ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. మొదటి సంవత్సరం విద్యార్థి వై నాగ రక్షిక 500 మార్కులకు 412 మార్కుల తో కళాశాల ఫస్ట్ సాధించిందని అన్నారు.

బెట్టింగుల జోరు

అతని పేరు వెంకట్..(పేరు మార్చాం). వయసు 30 సంవత్సరాలు. తండ్రి నాగేశ్వరరావు. లారీ డ్రైవర్. తండ్రి తెచ్చే ఆదాయం చాలకపోవడంతో కుమారుడు వెంకట్ కూడా ఎసి మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. అయితే వెంకట్‌కు ఆశించిన ఆదాయం రాకపోవడంతో బెట్టింగ్ యాప్‌లోకి వెళ్ళాడు. మొదట్లో పది రోజుల్లో రూ.20 వేల వరకు సంపాదించాడు. ఆహా బాగుంది అని.. ఆట మొదలుపెట్టాడు. సంవత్సరం తిరిగేసరికి రూ.5 లక్షల వరకు అప్పు మిగిలింది. ఏం చేయాలో వెంకట్‌కు అర్థం కాలేదు. అప్పులు ఇచ్చినవాళ్లు ఒత్తిడి చేయడం ప్రారంభించారు.. తండ్రికి అప్పు కట్టే స్తోమత లేదు. ఈ క్రమంలో ఒత్తిడి భరించలేక ఆత్మహత్యే పరిష్కారమనే తప్పుడు నిర్ణయం తీసుకున్నాడు. ఆ నిర్ణయాన్ని అమలు చేస్తూ 30 ఏళ్లకే నిండు నూరేళ్ల జీవితం చాలించాడు. కన్న తల్లిదండ్రులకు, చెల్లెళ్లకు దుఃఖం మిగిల్చాడు. ఈ సంఘటన జరిగి మూడు నెలలైంది. ఆ యువకుడిది కృష్ణాజిల్లా గన్నవర ప్రాంతం. అతనిది కార్మిక కుటుంబం.

అతని పేరు వరుణ్... ఊరు దావాజీగూడెం.. నలుగురు కుటుంబ సభ్యులు.. బెట్టింగ్ యాప్స్‌లో బాగా సంపాదించాలనే ఆశతో తప్పులు చేసి రంగంలోకి దిగాడు. ఏడాదిలో బాగానే సంపాదించాడు. ఆ తర్వాత సంపాదించింది మొత్తం పోయి చివరకు రూ.5 లక్షల అప్పు మిగిలింది. పోలీసులు పసిగట్టి పట్టేశారు. కేసుల్లో ఇరుక్కోవాల్సి వచ్చింది. అతనితోపాటు యాప్స్ లో వ్యాపారం చేసిన మరో ఐదుగురు ఈ కేసులో ఇరుక్కున్నారు. కుటుంబం పరువును బజారులో పెట్టాడు. వరుణ్ వయస్సు 29 సంవత్సరాలు. మధ్యతరగతి కుటుంబం.

ఈవిధంగా 25 నుంచి 45 సంవత్సరాలలోపు యువకులు బెట్టింగ్ యాప్స్‌లో పందేలు కాస్తూ లక్షల్లో నష్టపోతున్నారు. ప్రారంభంలో కొద్దిగా వచ్చినట్లుగా ఆశ చూపి ఆ తర్వాత లక్షల్లో లాగేస్తున్నారు బెట్టింగ్ యాప్ నిర్వాహకులు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన నిరుద్యోగ యువకులు ఈ బెట్టింగ్ యాప్ లోకిపోతున్నారు. ఈటింగ్, ఫ్లయింగ్ అనే కోడ్ భాషతో ఈ జూదం సాగుతోంది. గన్నవరం, బాపులపాడు మండల కేంద్రాల్లో పదుల సంఖ్యలో యువకులు బెట్టింగ్ యాప్‌లో జూదం సాగిస్తున్నట్లుగా చెబుతున్నారు. ఇటీవల పోలీసులు 26 మంది యువకులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. పోలీసులపై ఒత్తిడి పెరిగినప్పుడు వీరిని

వీక్షణం

పట్టుకుని కోర్టుకు అప్పగించి వదిలేస్తున్నారు. ఆ తర్వాత షరా మామూలే అన్నట్లుగా మళ్లీ బెట్టింగ్ వ్యవహారం సాగిస్తున్నారు. ఈబెట్టింగ్ యాప్ జూదంలో సంపాదించిన వారు ఒక శాతం ఉంటే, నష్టపోయిన వారు 99 శాతం మంది ఉంటున్నారని తెలుస్తోంది. సులువుగా డబ్బు సంపాదించాలనే ఆశతో బెట్టింగ్ యాప్స్‌లోకి వెళ్లి లక్షల రూపాయల మేర అప్పుల ఊబిలో కురుకుపోతున్నారు. అవి తీర్చే మార్గం లేక తీవ్ర ఇబ్బందులకు గురుగుతున్నారు. ఉన్న ఆస్తులు తాకట్టు కొంతవరకు అప్పులు తీరుస్తున్నారు. మిగిలిన అప్పులు తీర్చడానికి మళ్లీ బెట్టింగ్‌లోకి వెళ్లి నిండా మునిగిపోతున్నారు. డబ్బులు రాకపోగా అప్పులు పెరిగిపోయి అగచాట్లు పడుతున్నారు యువకులు. కృష్ణాజిల్లా గన్నవరం, బాపులపాడు కేంద్రంగా చాలామంది యువకులు బెట్టింగ్ యాప్స్‌లో పందేలు కాసి తీవ్రంగా నష్టపోతున్నారు. కొంతమంది డబ్బులు ఇవ్వలేదనితల్లిదండ్రులను చిత్రహింసల గురి చేస్తున్న పరిస్థితి ఉంది. ఇటీవల బాపులపాడుకు చెందిన ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. కేవలం బెట్టింగుల్లో చేసిన అప్పులు తీర్చలేకనే ప్రాణాలు తీసుకున్నట్లు చెబుతున్నారు. పోలీసుల పరిశీలనలోనూ అదే తేలింది. అదో విష వలయంగా మారిపోయింది. యువత భవిష్యత్తును నాశనం చేస్తోంది. గన్నవరం నియోజకవర్గంలో బెట్టింగ్ యాపుల్లో పందేలు కాసే యువకులు వందల సంఖ్యలో ఉన్నారు. వీరిని పట్టుకుని సరైన మార్గంలో పెట్టేందుకు పోలీసులు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శ ఉంది. కొంతమంది పోలీసులు బెట్టింగ్ నిర్వాహకుల నుంచి సొమ్ము వసూలు చేస్తున్నారని ఆరోపణలున్నాయి. అందువల్లనే బెట్టింగుల నిర్వాహకులు గాని, ఆటగాళ్లుగాని పోలీసు రికార్డుల్లో దొరకడం లేదు. ఇటీవల బెట్టింగ్ యాప్స్ పెచ్చరిల్లుతున్నాయి. చాలా మంది ఈజీ మనీ ఆశలో పెట్టుబడి పెట్టి, చివరికి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఆర్థికంగా నాశనం కావడమే కాకుండా, తీవ్ర మానసిక ఒత్తిడికి లోనై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. గన్నవరం శివారు సుబ్బారావు నగర్‌కు చెందిన నవీన్ బెట్టింగ్ యాప్‌లో డబ్బులు పోగొట్టుకుని అప్పుల పాలై చివరకు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇదో మోసపూరిత విషవలయంగా మారిపోయిందని ఆ యువకుల తల్లిదండ్రులు వాపోతున్నారు. మొదట మీరు చిన్న మొత్తంలో గెలుస్తారు. తద్వారా మీలో నమ్మకాన్ని కలిగిస్తారు. తర్వాత భారీగా పెట్టుబడి పెట్టేలా ఆకర్షిస్తారు. ఓడిపోయాక డబ్బు తిరిగి పొందేందుకు మరింత పెట్టుబడి పెడతారు. అప్పులు తీసుకుని మరింత ఎక్కువ కోల్పోతారు. చివరకు బెట్టింగ్ యాప్ నిర్వాహకులు, లోన్ యాప్ ప్రతినిధులు వివిధ రూపాల్లో కుటుంబ సభ్యులను, స్నేహితులను వేధిస్తారు. ఇలాంటి పరిస్థితులు గ్రామాల్లో క్రమంగా పెరిగిపోతున్నాయి. పేద, మధ్య తరగతికి చెందిన యువకులు డబ్బు సంపాదన పేరుతో బెట్టింగ్ యాప్‌కు అలవాటు పడుతున్నారని పోలీసులు చెబుతున్నారు. దీనిని అరికట్టడానికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. బెట్టింగ్ వలలో కూరుకుపోయిన యువతను కాపాడేందుకు ప్రభుత్వం నడుం బిగించాలని కోరుతున్నారు.

- ఎన్.శ్రీనివాసరావు, గన్నవరం

బొమ్మిన సింధుకు 988 మార్కులు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన బొమ్మిన శ్రీనివాసరావు కుమార్తె బొమ్మిన సింధు ఇంటర్మీడియట్ ఫలితాలలో 988 మార్కులు సాధించినది. ఈమె పదో తరగతి ఫలితాల్లో మండలంలో రెండో స్థానంలో నిలిచింది. ట్రిపుల్ ఐటి రెండో జాబితాలో సీటు లబించినప్పటికీ ఇంటర్మీడియట్ ఎంపిసి గ్రూపు ద్వారా తమ విద్యను ముందుకు తీసుకెళ్లేందుకు తన తండ్రి, బాబాయ్ ల సహకారం ఉంటుందని ఆమె తెలిపింది. సింధు తండ్రి తాపీ కార్మికునిగా పని చేస్తున్నారు.

కెజిబివి ఫలితాలు

ప్రజాశక్తి - గంపలగూడెం : శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫస్టియర్ ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థినిలు ప్రతిభను కనబరిచినట్లు స్థానిక కెజిబివి ప్రిన్సిపల్ మోక్షగుండం వెంకటలక్ష్మి తెలిపారు. ప్రథమ సంవత్సరంలో మొత్తం విద్యార్థులు 36 మందికి గానూ 29 మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తంగా 81శాతం కాగా, నునావత్తు గాయత్రి 436 మార్కులు సాధించినట్లు వివరించారు.

ద్వితీయ సంవత్సరంలో

స్థానిక కేజీబీవీ పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరానికి సంబంధించి, 32 మంది పరీక్షలకు హాజరుకాగా 27 మంది పాసైనట్లు ప్రిన్సిపాల్ మోక్షగుండం వెంకటలక్ష్మి తెలిపారు. మొత్తంగా 84శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఇందులో కొలకలూరి శాంతి 884 మార్కులు సాధించినట్లు వెంకటలక్ష్మి వివరించారు. ఈ ఫలితాలపై పాఠశాల సిబ్బంది హర్షం తెలిపారు.

కొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినుల విజయభేరీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్లస్‌లో విద్యార్థినులు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణతలో అక్కాచెల్లెళు విజయభేరీ మోగించారు. సీనియర్ ఇంటర్ ఎమ్‌పిసి పరీక్షల్లో విద్యార్థిని ఎన్.కళ్యాణి 944/1000 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. ఆర్.మణితేజ 865 మార్కులతో ద్వితీయ స్థానం సాధించింది. సీనియర్ ఇంటర్ సిఇసి గ్రూప్‌లో ఎన్.శ్రావణి 912/1000 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానంలో జి.కుసుమ నాగ అంజలి 877మార్కులతో ద్వితీయ స్థానం సాధించింది. జూనియర్ సిఈసి గ్రూప్‌లో ఎం.కీర్తన 440, ఎమ్‌పిసిలో పి.ఐశ్వర్య 416 మార్కులతో ప్రథమ స్థానాలు సాధించారు. విజేతలైన విద్యార్థినులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.పద్మలత ఆశీర్వదించారు. ఎస్ఎమ్‌సి చైర్పర్సన్ ఎస్‌కె బాజ్ బీ మాట్లాడుతూ మంచి స్థాయిలో ఉత్తీర్ణతను సాధించిన విద్యార్థులను, లెక్చరర్స్‌ను అభినందించారు.

987 మార్కులతో సత్తా చాటిన మహేష్

ప్రజాశక్తి - మైలవరం : ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలకు సంబంధించి మైలవరం మండలంలో ఎస్‌విఆర్ జిఎన్‌ఆర్ కళాశాల విద్యార్థి జెఎం.వి.ఎస్ డి.మహేష్ 1000 మార్కులకు గానూ 987 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం సాధించినట్లు విక్టరీ అకాడమీ వారు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

కస్తూరిబాలో ఆణిముత్యాలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ఇంటర్మీడియట్ ఫలితాల్లో రెడ్డిగూడెం మండల పరిధిలోని రంగాపురం కస్తూరిబాయి గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. మొదటి సంవత్సరం 40 మంది పరీక్షకు హాజరయ్యారు వారిలో 49 మంది ఉత్తీర్ణత సాధించారు. రెండో సంవత్సరం 39 మంది పరీక్షకు హాజరవగా 38 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇంతటి విజయానికి కృషి చేసిన అధ్యాపకులను, సిబ్బందిని ప్రిన్సిపాల్ శ్యామల అభినందించారు.

'శ్రీ శ్రీనివాస గ్రావిటీ' ప్రతిభ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో శ్రీ శ్రీనివాసాస్ గ్రావిటీ విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని విద్యాసంస్థ ఛైర్మెన్ డాక్టర్ పరుచూరి శ్రీనివాసరావు తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో తమ విద్యార్థులు 94 శాతం ఉత్తీర్ణత సాధించారని, విద్యార్థులు, అధ్యాపకుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ఈ ఫలితాలు సాధించామని అన్నారు. మొగల్రాజపురంలోని శ్రీ శ్రీనివాసాస్ గ్రావిటీ విద్యాసంస్థలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు విద్యాసంస్థల ఛైర్మెన్ డాక్టర్ పరుచూరి శ్రీనివాసరావు పుష్పగుచ్ఛం అందజేసి, మిఠాయిలు

విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

తినిపించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో తమ విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని అన్నారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో కె.డింపుల్ 470కి 465 మార్కులు, ఎం.సంజన, కె.మాధవ ప్రసాద్, జి.అభినవ్, కె.దర్శన్ 470కి 464 మార్కులు సాధించారని చెప్పారు. 460 పైన మార్కులు 46 మంది, 450కి పైగా 85 మంది సాధించారని చెప్పారు. జూనియర్ బైపీసీలో సిహెచ్.మహాలక్ష్మి 440కి 433 మార్కులు, 420 మార్కులుపైన 8 మంది సాధించారన్నారు. సీనియర్ ఎంపిసిలో రవికిరణ్ వెయ్యి మార్కులకు 988 మార్కులు, పి.లిపి, ఎల్.హాసిని, కె.మహేష్ 1000కి 987 మార్కులు, కె.ప్రజ్ఞ 1000 కి 983 మార్కులు, 980 పైన మార్కులను 12 మంది సాధించారన్నారు. సీనియర్ బైపీసీలో షబానా 1000కి 983 మార్కులు సాధించినట్లు చెప్పారు. అందరి సహకారం, ప్రోత్సాహంతో అత్యుత్తమ మార్కులు సాధించామని విద్యార్థులు పేర్కొన్నారు.

జడ్పీ గర్ల్స్ హైస్కూల్ ప్రతిభ

ప్రజాశక్తి - మైలవరం : ఇంటర్మీడియట్ ఫలితాల్లో స్టేట్‌వైడ్‌గా మైలవరం జడ్పీ గర్ల్స్ హైస్కూల్ ప్లస్ ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ పి.లక్ష్మి శనివారం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 294 హైస్కూల్ ప్లస్‌లలో మైలవరం జడ్పీ గర్ల్స్ హైస్కూల్ ప్లస్ మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. సెకండ్ ఇయర్ ఎంపిసిలో 14 మందికి 14 మంది ఉత్తీర్ణత సాధించారని పి.మాధవి 888, ఎల్.శ్రావణి 846 మార్కులు సాధించారన్నారు. సీనియర్ బైపిసి విభాగంలో 38 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. 1,000 మార్కులకు గానూ భూక్య హరిణి 978 మార్కులు, పఠాన్ సాజిదా ఖాతూన్ 976 మార్కులు సాధించి స్టేట్ హైస్కూల్ ప్లస్‌లలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారన్నారు. ప్రథమ సంవత్సరం ఎంపిసిలో 57శాతం, బైపిసిలో 52 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం 54 శాతం, ద్వితీయ సంవత్సరం 77శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ సొంగ సరళ కుమారి తెలిపారు. ఒకేషనల్ విభాగంలో ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు.

వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థుల రికార్డు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు స్టేట్ ర్యాంకులను సాధించి ఆల్ టైం టౌన్ రికార్డ్ నెలకొల్పినట్లు వాగ్దేవి కళాశాల ప్రిన్సిపాల్ బిసురేష్ కరస్పాండెంట్ బి.సరిత తెలిపారు. శనివారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో మొట్టమొదటిసారిగా ఎంపిసిలో 65/470 మార్కులు సాధించి స్టేట్ మూడో ర్యాంకు, టౌన్ ఫస్ట్ కె.శ్రీ రమ్య సాధించింది. బైపిసిలో రమ్య 426/440, సీఈసీలో ఆనంద్ పాల్ 439/500 మార్కులతో టౌన్ టాపర్స్‌గా నిలిచారని, సీనియర్ ఇంటర్ ఎంపీసీలో రోషిత్ 987/1000, బైపీసీలో 960/1000 సత్తార్, సీఈసీలో నటరాజ్ 955/1000 మార్కులతో టౌన్ టాపర్స్‌గా నిలిచారు. ఈ అద్భుతమైన ఫలితాల సాధనకు కృషి చేసిన అధ్యాపక బృందానికి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

విద్యార్థులను సన్మానిస్తున్న అధ్యాపకులు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.